మన ప్రజావాణి
manaprajavaani.net
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV
Ph: 9440032006

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 261 శుక్రవారం , సెప్టెంబర్ 19 , 2025 , పేజీలు -12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



## ఎపి లిక్కర్ స్కామ్ కేసులో
# ఇడి దాడులు

- ఏకకాలంలో 20 చోట్ల పెద్ద ఎత్తున తనిఖీలు
- సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి దగిన ఇడి

అమరావతి,సెప్టెంబర్ 18:రూ.3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, దిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం మిగతా2లో...

# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

## తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

హైదరాబాద్,సెప్టెంబర్18: భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్ను కూడా బ్రిటీష్ హైకమిషనర్కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు మిగతా2లో...



## ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో
# విమర్శలు

- మూడు పాటలను రాయించిన బిఆర్ఎస్
- పాటలు విడుదల చేసిన కెటిఆర్



హైదరాబాద్,సెప్టెంబర్18: ప్రభు త్వాన్ని విమర్శిస్తూ బిఆర్ఎస్ రూపొందించిన బతుకమ్మ పాటల సిడిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. అవన్నీ రాజకీయ పాటలే కావడం గమనార్హం. పండగపూట సర్కారును విమర్శిస్తూ ఉయ్యాల అన్న చరణంతో ఈ పాటలను వండి వార్చారు. మార్పు మార్పని వలలో మనలను ముంచిండ్రే వలలో.. అంటూ ఓ పాట.. మార్పు మార్పని మనం చేయి గుర్తుకు ఓటేస్తె అంటూ మరో పాట.. ఆరు గ్యారెంటీలు ఉయ్యాలో మిగతా2లో...

## పదిరోజుల పాటు అసెంబ్లీ
# సమావేశాలు

- బిఎసి సమావేశంలో నిర్ణయం



అమరావతి,సెప్టెంబర్ 18: ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు- నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. . సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా ప్రతిపాదించింది. గురువారం మిగతా2లో...

## జూబ్లీహిల్స్లో బచ్చాను పెట్టి గెలిపిస్తా...

- కెటిఆర్కు మంత్రి పొంగులేటి సవాల్



## ఆన్లైన్లో ఓట్లను డిలీట్ చేయలేం
# కేంద్ర ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినట్లు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవి, అబద్ధమని ఈసీ పేర్కొన్నది. ఓట్లను ఆన్లైన్ డిలీట్ చేయలేరని ఎన్నికల సంఘం చెప్పింది. ఆన్లైన్ పద్ధతిలో ప్రజలు ఓట్లను డిలీట్ చేయడం కుదరదని, రాహుల్ గాంధీ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, బాధిత వ్యక్తి విజ్ఞాపన విన్న తర్వాతనే డిలీట్ ప్రక్రియ జరుగుతుందని ఈసీఐ ఓ ప్రకటనలో పేర్కొన్నది.కర్నాటకలోని అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్లు డిలీట్ అయినట్లు రాహుల్ చేసిన ఆరోపణలపై ఈసీ స్పందిస్తూ.. ఆ నియోజకవర్గంలో జరిగిన అక్రమాలను 2023లో ఈసీనే బయటపెట్టినట్లు పేర్కొన్నది. ఓటర్ల తొలగింపు కోసం ప్రయత్నాలు జరిగాయని, ఈ ఘటన పట్ల ఎన్నికల సంఘం ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మిగతా2లో...

## దసరా ప్రయాణికులకు
# శుభవార్త

- 7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి



హైదరాబాద్,సెప్టెంబర్18: దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ-జీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ మిగతా2లో...

## హైదరాబాద్ బ్రాండ్ను
# కాపాడుకోవాలి

- దిశ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్18: నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమ వుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగిం చి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్రెడ్డి సూచిం చారు. జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటే కేవలం మిగతా2లో...

## ప్రత్యేక సాఫ్ట్వేర్తో
# ఓట్ల తొలగింపు

- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల మిగతా2లో...

## నేపాల్ శాంతిస్థాపనకు
# మద్దతు

- నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18: నేపాల్లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై మిగతా2లో...

శుక్రవారం ,
సెప్టెంబర్ 19 , 2025
మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

# పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. 10 రోజుల పాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ- భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు- మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లు తగ్గించడంతో ధరలు తగ్గడం, ప్రజలకు కలిగిన లాభంపై ఇవాళ్టి సభలో ఆర్థిక మంత్రి కేశవ్ ప్రకటన చేయనున్నారు. ఈ ప్రకటనపై పలువురు ఎమ్మెల్యేలు మాట్లా డనున్నారు. కేంద్రాన్ని అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, జలవనరుల శాఖపై నేడు చర్చ జరపనున్నారు. ఈ నెల 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్ సిక్స్ పథకాలు, 26న క్వాంటం, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30వ తేదీన రాయలసీమ- కోస్తా- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు. 20, 21, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవులు ఇచ్చారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అసెంబ్లీ సమావేశాలు జరపాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలతో పాటు జీరో అవర్ లోనూ సభలో మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

# దసరా ప్రయాణికులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ , దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటు లోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ-జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్‌లో విచారించవచ్చు.

# రాగల మూడురోజులు భారీ వర్షాలు

## ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్,సెప్టెంబర్18: తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు-సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి.

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు-వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను.నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏకకాలంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలలోని 20 ప్రాంతాల్లో దాడులు జరిగాయి. మద్యం కుంభకోణం నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. లిక్కర్ స్కాంలో ఉన్న నిందితుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు జరిగాయి. నకిలీ ఇన్వాయిస్‌లు, పెంచిన మద్యం ధరల వెనుక భారీ స్కాం జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చి.. 12 మందిని అరెస్టు చేసింది.ఏపీ మద్యం కుంభకోణం మొత్తం విలువ రూ. 3,500 కోట్లుగా ఈడీ అంచనా వేసింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, పెంచిన బిల్లుల ఆధారంగా కిక్ బ్యాక్‌లు చెల్లింపులు జరిగాయని దర్యాప్తులో బయటపడింది. పలు కంపెనీలు, మద్య వ్యాపారాలకు సంబంధించిన కీలక వ్యక్తులు ఈ స్కాంలో ప్రమేయం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తోంది. ఫ్రంట్ కంపెనీలు ద్వారా డబ్బు లావాదేవీలు జరిగాయని ఈడీకి ఆధారాలు లభించాయి. కిక్ బ్యాక్‌ల కోసం తప్పుడు ఖర్చుల చూపులు, మేనిప్యులేటెడ్ బిల్లులు వాడారని ఆరోపణలు ఉన్నాయి. నిందితుల ఇళ్లు, ఆఫీసులు, గోదాములు, సంబంధిత అకౌంటింగ్ సంస్థల ప్రాంగణాల్లో శోధనలు జరుగుతున్నాయి.ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ రిపోర్టులు, ఐటీ- శాఖ సమాచారం ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. కుంభకోణంలో రాజకీయ సంబంధాల కోణాన్ని కూడా పరిశీలిస్తోంది. ఈడీ దాడుల్లో పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు-, డిజిటల్ డేటా, లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. హవాలా మార్గంలో సుమారు వందల కోట్ల సొమ్ము తరలింపులు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ దాడులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఈ కేసుకు సంబంధించిన ఇప్పటికే పలువురు నిందితులు.. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు అరెస్ట అయి.. బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సైతం బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఆ క్రమంలో చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు గురువారం ముమ్మర దాడులు నిర్వహించారు. దాదాపు 10 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు- తెలుస్తోంది.ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ఆస్తులపై ఈడీ దృష్టి సారించినట్లు- సమాచారం. మద్యం వ్యవహారంలో పొందిన ముడుపులను షెల్ కంపెనీలకు పంపిన తద్వారా నల్ల ధనాన్ని వైట్‌గా మార్చారంటూ ఇప్పటికే రాజ్ కసిరెడ్డిపై సిట్ నిగ్గు తేల్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి.. సిట్ నుంచి ఈడీ సీనియర్ అధికారులు అందుకు సంబంధిందచిన సమగ్ర సమాచారాన్ని మూడు రోజుల క్రితమే తీసుకున్నట్లు- తెలుస్తోంది. మొత్తం 23 సూట్ కేసు కంపెనీలలో జరిగిన లావాదేవీలపై ఈడీ ఈ సందర్భంగా దృష్టి సారించినట్లు- తెలుస్తోంది. అలాగే ఇప్పటి వరకు సిట్ దాఖలు చేసిన చార్జిషీట్‌లోని నిందితుల ఆస్తులు, కంపెనీలపై సైతం ఈడీ దృష్టి సారించింది. అదే విధంగా హైదరాబాద్‌లో సిట్ స్వాధీనం చేసుకున్న రూ. 11 కోట్ల నగదు వివరాలను సైతం ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తోంది. ఈ దాడులు సమయంలో ఎప్పటికప్పుడు సిట్ అధికారు లతో సంప్రదిస్తూ.. తమకున్న సందేహాలను ఈడీ అధికారులు నివృత్తి చేసుకుంటున్నారని సమాచారం. తిరుపతి, హైద్రాబాద్‌లోని మరి కొన్ని కంపెనీలపై కూడా ఈ దాడులు చేసేందుకు మరిన్ని బృందాలు ఇప్పటికే ఢిల్లీ నుంచి బయలు దేరినట్లు- తెలుస్తుంది. అందుకోసం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరుపతిలో పలు బృందాలు ఎదురు చూస్తున్నాయి.

# ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఆగమే జేసింద్రు ఉయ్యాలో ...అంటూ మరో పాటను ఈ సందర్భంగా కేటీఆర్ ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ఆత్మ.. ఈ గడ్డకు పరిమితమైన పూల సింగిడి. ఆడబిడ్డల పండుగ.. ఈ పండగపూట పురాణ గాథలు, కథలు, రామాయణ, మహాభారత ఘట్టాలను పాటలుగా పాడుతూ ఉంటారు. తరతరాలుగా వస్తున్న పాటల మాదిరిగా రాజకీయ విమర్శలను చేస్తూ పాటలు రాసి పాడించి మరీ వాటిని ఆవిష్కరించారు. ఈ పాటలు నిజంగా బతుకమ్మ దగ్గర పాడేలాన ఉన్నాయా..? పాడు తారా..? అనేది పక్కన పెడితే బతుకమ్మ లాంటి పండుగను కూడా రాజకీయ వేదికగా వాడుకునేందుకు యత్నిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. మొన్నటి వరకు బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసింది కవిత మ్మ.. బ్రాండ్ అంబాసిడర్ ఆమెనే అంటూ చెప్పిన వాళ్లు సడెన్‌గా ఇవాళ మాటమార్చేశారు. బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని పాటల విడుదల సందర్బంగా చెప్పడం గమనార్హం. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ ను తెలంగాణ నుంచి వేరు చేసి రేవంత్ రెడ్డి మహిళల హృదయాలను గాయపరిచారన్నారు. ఈ నేల స్వభావం తెలిసిన పాలన మళ్ళీ రావాలని అన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మూడు పాటలను స్పెషల్‌గా రాయించామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగను గొప్పగా నిర్వహించామని చెప్పారు. కోటి మంది మహిళలను బతుకమ్మ చీరలతో గౌరవించిన నాయ కుడు కేసీఆర్ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తన పాలనలో ఆడపడుచులను కన్నతం డ్రిలా చూసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మ మాయం చేశారంటూ విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బతుకమ్మ ఆడుకునే అవకాశం కేసీఆర్ ఇచ్చారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగ కోసం లంబాడీ ఆడబిడ్డలు ఎదురుచూస్తుంటారని మాజీ ఎంపీ మాలోత్ కవిత చెప్పారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విడుదల చేసిన బతుకమ్మ పాటలన్నీ రాజకీయ పాటలే కావడం విమర్శలకు తావిస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను తాను పుట్టిన ఊరు చింతమడక ఆహ్వానించింది. ఈ నెల 21న నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ పండుగకు రావాలంటూ గ్రామస్తులు కవితను ఆహ్వానించారు. కవితను సిద్దిపేట జిల్లా చింతమడక వాసులు ఆహ్వానించడం విశేషం. తెలంగాణ భవన్‌లో రాజకీయ పాటలను బీఆర్ఎస్ విడుదల చేయడం, కవిత చింత మడకలో బతుకమ్మ పండుగకు వెళ్తుండటం హాట్ టాపిక్‌గా మారాయి.

# హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ- మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీ-వల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టు-కుపోవడం దుర దృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు- అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధా న్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని సూచించారు.

# ఆన్‌లైన్‌లో ఓట్లను డిలీట్ చేయలేం: కేంద్ర ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

ఈసీ తన స్టేట్మెంట్‌లో తెలిపింది.అలంద్ నియోజకవర్గ సీటును 2018లో బీజేపీ అభ్యర్థి సుబద్ గుత్తేదార్, 2023లో కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ పాటిల్ గెలిచినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రాహుల్ టార్గెట్ చేయడం దురదృష్ట కరమని ఈసీ వర్గాలు పేర్కొన్నాయి. జ్ఞానేశ్ కుమార్ ఆర్నెళ్ల క్రిత ం సీఈసీగా బాధ్యతలు చేపట్టారని, కానీ ఏడాది క్రితం అక్ర మా లు జరిగినట్లు రాహుల్ ఆరోపించినట్లు ఈసీ వర్గాలు తెలిపాయి.

# జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా...

## కెటిఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్

హైదరాబాద్,సెప్టెంబర్18: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తానని కెటిఆర్‌కు మంత్రి పొంగలేటి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కెటిఆర్ ఆలోచించాలని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కెటిఆర్ ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ మంత్రి పొంగులేటి విమర్శించారు.

# ప్రజావాణిలో కలెక్టర్ ని కలిసిన సమస్య పరిష్కారం కాలేదు

- నర్సింల గూడెం గ్రామ విద్యార్థుల మనోవేదన ఇంతవరకు తీరలేదు
- మా ప్రధానోపాధ్యాయురాలు మాకు కావాలి అంటున్న విద్యార్థులు
- విద్యార్థుల గోడు పట్టించుకోని డీ.ఈ.వో బిక్షపతి








**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి):** సెప్టెంబర్ 8 న సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో కలెక్టర్ ను నర్సింల గూడెం పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు కలవడం జరిగింది. రోహిణి టీచర్ ను ప్రభుత్వం నియమించిన చోట కాకుండా ఎందుకు పంపించారని డి.ఇ.ఓ బిక్షపతి పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సెప్టెంబర్ 8 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల ప్రకారం నాంపల్లి మండలంలోని నర్సింల గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోహిణీ అనారోగ్యం పేరుతో ఓ.డి పై మునుగోడు మండలం పులిపలుపుల పాఠశాలకు పంపించడం జరిగింది. వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా పులిపలుపుల పాఠశాలకు మునుగోడు మండలంలోని పలివె ల ఉపాధ్యాయుని ఒకరిని జిల్లా కలెక్టర్ గారు డిప్యూటేషన్ వేశారు. జీవో నెంబర్. 25 ప్రకారం ఈ మండలంలో పనిచేసే ఉపాధ్యాయులను ఆ మండలంలోని అడ్జస్ట్మెంట్ చేయాలి అని నిబంధనలు ఉన్నాయి. అయితే నరసింహులగూడెం లో ఇద్దరు ఉపాధ్యాయుల లో ఒకరిని డిప్యూటేషన్ వేయడం వలన ఒకరితో విద్యార్థులకు బోధన చేయడం ఇబ్బందిగా ఉందని సెప్టెంబర్ 8 సోమవారం రోజు విద్యార్థులు, విద్యార్థినిలు, గ్రామస్తులు కలిసి నల్గొండ లోని కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే కలెక్టర్ డీఈఓ ను పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహిణి డిప్యూటేషన్ వెంటనే రద్దు చేసి, నర్సింల గూడెం పాఠశాల కు పంపించాలని కలెక్టర్ డి.ఇ.ఓ కు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కలెక్టర్ ఉత్తర్వులు మేరకు సెప్టెంబర్ 9 న ఉదయం డి.ఇ.ఓ సర్కులర్ నెంబర్ 3327 ప్రకారం ప్రధానోపాధ్యాయులు రోహిణి డిప్యూటేషన్ రద్దు చేసి నర్సింల గూడెం పాఠశాల లో విధులు నిర్వహించాలని ఆర్డర్ జారీ చేశారు. అదే రోజు సాయంత్రం సర్కులర్ నెంబర్ 3327/2 బి. ప్రకారం అదే ఆర్డర్ ను అబెన్స్ లో పెట్టి తిరిగి మునుగోడు మండలం పులిపలుపల పాఠశాల లో విధులు నిర్వహించే విధంగా ఆర్డర్ జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింల గూడెం పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాకు కావాలని ప్రజావాణిలో కలెక్టర్ కి విన్నపించుకున్నామని, తమ బాధ తీరుతుందని తమ ప్రధానోపాధ్యాయురాలు తమకు వచ్చి పాఠాలు చెబుతుందని ఆశించిన వారి ఆశ నిరాశ అయ్యిందని విద్యార్థులు అన్నారు. నర్సింల గూడెం గ్రామస్తులు మాట్లాడుతూ కలెక్టర్ డి. ఇ. ఓ ను పిలిపించి డిప్యూటేషన్ రద్దు చేయమని, ఆదేశించిన జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాలను పట్టించుకోకుండా ఒకే రోజు రెండు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పులిపలుపుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు రోహిణి టీచర్ ను నర్సింల గూడెం పాఠశాలకు వెంటనే పంపించాలని అంటున్నారు. అలా జరగకపోతే గ్రామస్తులు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నర్సింల గూడెం గ్రామ పాఠశాల పరిస్థితులను వివరిస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో దాదాపుగా 20 నుండి 30 మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పైన వెళ్లడం జరిగింది. విద్యార్థుల ఉన్న చోట కాకుండా తమ సొంత ప్రయోజనాల కోసం రాజకీయ పలుకుబడులను ఉపయోగించుకొని డిప్యూటేషన్ పై వెళుతున్నారని అందుకోసమే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వివరించి చెప్తామని గ్రామస్తులు అంటున్నారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER: NALGONDA
Present: B.Bixapathi, MA.,B.Ed.,  Dated.  /09.2025

Proc.Rc.No.3327/B2/2025,

Sub:- School Education – Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally Mandal, Nalgonda – Deputed to MPPS Pulipalpula, Munugode Mandal – Cancellation of Deputation – Orders – Issued.

Ref:- 1. This office Proc.Rc.No.3327/B2/2025, Dated.28/07/2025.
2. Representation of Narsimhulugudem Villages in Pravani dated.08/09/2025 and Oral instructions of the Collector & District Magistrate, Nalgonda on 08/09/2025

---

In continuation of this office proceedings under reference 1st cited, Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally has deputed to MPPS Pulipalpula, Munugode Mandal on OD basis for the academic year 2025-26.

After careful examination of the representation submitted by the Narsimhulugudem Villagers, and oral instructions of the Collector & District Magistrate, Nalgonda Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally deputation is cancelled with immediate effect.

Hence the Mandal Educational Officer, Munugode is instructed to relieve Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally Mandal who is deputed to MPPS Pulipalpula, Munugode Mandal immediately.

Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally Mandal is instructed to report before the Mandal Educational Officer, Nampally.

The Mandal Educational Officer, Nampally is instructed to permitted to join Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally Mandal who is deputed to MPPS Pulipalpula, Munugode Mandal.

District Educational Officer,
Nalgonda.

To
Smt.P.Rohini, SGT MPPS Narsimhulugudem, Nampally Mandal (Deputed to MPPS Pulipalpula, Munugode Mandal) (through MEO Munugode)
The Mandal Educational Officer Munugode for taking immediate action.
The Mandal Educational Officer, Nampally for takeing necessary action.
Copy submitted to the Collector & District Magistrate, Nalgonda for favour of kind information

# ఏపీ ఆర్ హాస్టల్ విజిటింగ్ చేసిన మెడికల్ ఆఫీసర్



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలోని ఏపీఆర్ గర్ల్స్ హాస్టల్లోనే ఫుడ్ విజిట్ చేయడం జరిగింది మెడికల్ ఆఫీసర్ రాజీవ్ . సూపర్వైజర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లలకు పోస్టిక్రమమైన ఆరోగ్యకరమైన భోజనం అందించాలి అలాగే కూరగాయలు కూడా ఎప్పటికప్పుడు నిల్వ ఉంచకుండా చూసుకోవాలి. పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలి వాటర్ కూడా ఎక్కడ నిల్వ ఉండకూడదు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి బండారు సాంబశివరావు కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి పాల్గొనడం జరిగింది

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యురియా ఇవ్వటం జరిగింది



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం సెప్టెంబర్18:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కోతులు గుట్ట అగ్రికల్ ఆఫీస్ లో ఈరోజు కొండ్రాజుపేట పంచాయితీ జగ్గవరం పంచాయతీ కూనవరం పంచాయతీ రైతులకు యూరియ ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలోని కూనవరం ఏవో గారు జగ్గవరం పంచాయతీ సర్పంచి గారు కూనవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు జనసేన అధ్యక్షుడు దాసరి నరేంద్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల రామారావు కొండ్రాజుపేట మాజీ సర్పంచి వెంకన్న కారం రవి మరియు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది

# పేద ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. అంతకుముందు మంత్రి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18 కళ్యాణలక్ష్మి, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...

- అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు...
- మండల సిఐ వద్దేపల్లి మురళీ..



**ముదిగొండ సెప్టెంబర్ 18 ( మన ప్రజావాణి) :** ముదిగొండ మండలంలో ఎటువంటి కూపను (ప్రభుత్వ అనుమతులు) లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్లలను వద్దేపల్లి మురళీ ఆధ్వర్యంలో పోలీసు బృందం గురువారం తెల్లవారి జమునా పట్టుకున్నారు. పెద్దమండవకి చెందిన మూడు, గంధసిరికి చెందిన రెండు ట్రాక్టర్లు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్లలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ మురళీ తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరిలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అనుమతితో మాత్రమే ఇసుకను తరలించాలన్నారు. ఇసుక లోడులతో నిర్లక్ష్యంగా, అతివేగంతో ట్రాక్టరు నడిపి ప్రమాణాలకు గురికావద్దన్నారు. గ్రామాలలో ప్రవేశించినప్పుడు జాగ్రత్తగా ట్రాక్టర్ ను నడపాలన్నారు..

# కాశీబుగ్గ టు అక్కపల్లి వజ్రపు కొత్తూరు రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి..

- రైల్వే పై ఓవర్ వంతెన పనులు వేగవంతం జరిగేలా చూడాలీ
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కలిసిన మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస నియోజక వర్గంలో నీ కాశీబుగ్గ నుంచి వయా అక్కుపల్లి మీదగా వజ్రపుకొత్తూరు మండలం వరకు ఉన్న అసంపూర్తగా నిలిచిన రోడ్డు పనులు చేపట్టాలని అలాగే , కాశీబుగ్గ రైల్వే ప్లై ఓవర్ వంతెన పనులు వేగంగా జరిగేలా చూడాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ కలిసారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన రైల్వే ప్లైఓవర్ పనులు వేగంగా జరిగి సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా నిర్మాణాలు జరిపించాలని మరియు వజ్రపత్తూరు నుండి అక్కుపల్లి మీదుగా మున్సిపాలిటీకి అనుసంధానం చేస్తూ నిర్మాణం జరిగిన రోడ్డు మధ్యలోనే ఆగిపోయి మధ్యలో ఉన్న గ్రామాల వద్ద గ్రావెల్ బయటపడి వాహన చోదకులు ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్డును పూర్తి చేయాలని అంతవరకు పూర్తిగా పాడైన ప్రదేశంలో రోడ్డు మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ను గౌతు శివాజీ కోరారు. కేంద్ర మంత్రి పై విషయాలపై సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత గుత్తేదారులకు ఫోన్ చేసి పనులు వేగవంతం చేసి రిపేర్ అయిన రోడ్లను మరమ్మతులు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రిశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులపై విధించిన నిషేధాన్ని ఖండించిన వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కొమురం భీం జిల్లా శాఖ



**కాగజ్నగర్, సెప్టెంబర్ 18:** కొమ్మురం భీం ఆసిఫాబాద్ జిల్లాకాగజ్ నగర్ పట్టణంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలోకి విలేకరులు రావద్దని ప్రజాస్వామ్యంలో నాలుగవ పిల్లర్ అయినటువంటి జర్నలిస్టులపై నిషేధం విధించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన పాత్రికేయులు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులకు ఏ సమస్య వచ్చినా యూనియన్లకు అతీతంగా సంఘటితంగా పోరాడాలని అందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం జిల్లా టీ డబ్ల్యూ జే ఎఫ్ అధ్యక్షులు వడ్నాల వెంకన్న, కార్యదర్శి వంగరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఫయాజ్ , జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్ ,జాయింట్ సెక్రటరీ తాజ్, సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు శ్రీనిధి పాఠశాల విద్యార్థుల ఎంపిక




**మధిర మన ప్రజావాణి సెప్టెంబర్ 18:** ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న (17-09-25) న నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్‌లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు లిడి నాగ అఖిల్, బి ఉదయ్ శ్రీ,.బాల పౌర్ణిక,లిఉత్తమ ప్రతిభ కనబరిచి, 35వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా తరపున ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా జట్టులో ఆడనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సమావేశంలో విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల లిసెక్రటరీ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి.అంజన బాబు ,డైరెక్టర్ సి హెచ్ చందు విద్యార్థులు కృషి, పట్టుదలతో విజయాలు వరిస్తాయని అన్నారు. అలాగే పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు పి.డి ప్రవీణ్ కుమార్ మరియు పి.ఇ.టి కరిష్మ లి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం మున్సిపల్ కమిషనర్ చాంబర్లో పెట్టాలని వినతి పత్రం కోరుట్ల బీజేపీ




**కోరుట్ల, సెప్టెంబర్ 18(ప్రజా వాణి)** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ తరపున కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం మున్సిపల్ కమిషనర్ చాంబర్లో పెట్టాలని వినతి పత్రం అందించారు. అలాగే పట్టణంలోని మద్దుల చెరువు లోని గుర్రపు డెక్క తొలగించి రాబోయే బతుకమ్మ పండుగ వరకు మినీ ట్యాంక్ బాండ్ ని పిచ్చి మొక్కలు తొలగించి ఆడపడుచులకు బతుకమ్మ పండుగ జరుపుకునేలా చెరు ప్రాంతాన్ని శుభ్రపరచాలని,మినీ ట్యాంకు పైన భారీ జాతీయ పతాకం ఏర్పాటు చేయాలని పట్టణంలో శివాజీ విగ్రహం ఏర్పాటు గురించి కమిషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ సీనియర్ నాయకులు ఇందూరు సత్యం సేవా పక్వాడ్ కోరుట్ల కన్వీనర్ సుదవేని మహేష్ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ ఇట్యాల నవీన్ మాజీ కౌన్సిలర్ మాడవేనీ నరేష్ ఉపాధ్యక్షులు ఉరుమళ్ళ బ్రహ్మం ఉప్పులుటి రాఘవులు మైదం సత్యనారాయణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి,చెట్టిపెల్లి ఓం ప్రకాష్, రాదారపు సత్యనారాయణ కిసాన్ మోర్చా బీజేవైఎం ఉపాధ్యక్షులు దమ్మ సంతోష్, గోనె రాజారాం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిడిఏ వర్గాలే అసలైన తెలంగాణకు బలం సమాజ్ వాది పార్టీ




**కోరుట్ల,సెప్టెంబర్ 18 (ప్రజా వాణి)**సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిడిఏ యాత్రపై విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ. పిడిఏ యాత్ర ద్వారా తెలంగాణ లో వెనుకబడిన వర్గాలు ప్రజల హక్కులను సాధిస్తాం ఇది పేదలు. మధ్యతరగతి. రైతులు నిరుద్యోగ యువత భవిష్యత్తును రక్షించే పోరాటం.తెలంగాణ సాధన తర్వాత నిజమైన సామాజిక న్యాయం.సమానత్వం అభివృద్ధి ఇంకా దూరంగానే ఉన్నాయి. అక్టోబర్ నెలలో హైదరాబాద్లో పాటు పలు జిల్లాల్లో పిడిఏ యాత్ర చేపట్టి ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయాల బాట చూపుతాం. సమాజంలో వెనుకబడిన వర్గాల శక్తినే తెలంగాణ అసలైన బలం అని ఈ యాత్ర ద్వారా చాటుతాం అన్నారు. తర్వాత రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ.రాష్ట్రం వచ్చినా కూడా పేదలు. రైతులు. దళితులు.మైనారిటీలు.వెనుకబడిన వర్గాల పరిస్థితి మారలేదు. పాలక ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను మరిచి స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యాయి ప్రజా సమస్యలను విస్మరించాయి. తెలంగాణలో సమాజిక న్యాయం కోసం సమాజ్ వాది పార్టీ పోరాటం కొనసాగిస్తుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పిడిఏ యాత్ర చేపడుతాం అని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు శ్రీహరి ముదిరాజ్.మహమ్మద్ మీర్జా బేగ్.బోనాలు విజయకుమార్. మహమ్మద్ రిజ్వాన్ హుస్సేన్. మహమ్మద్ వాజిద్ సిద్ధికి. జానంపేట రాములు. రవికుమార్ భగెల్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ఘనంగా గ్రీన్ కలర్ డే వేడుకలు



**మధిర మన ప్రజావాణిసెప్టెంబర్ 19:**పచ్చదనం ప్రాధాన్యాన్ని చాటిన గ్రీన్ కలర్ డే నిర్వహణ స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో ఈరోజు గ్రీన్ కలర్ డే ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నటువంటి సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల లో,ఈ రోజున విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి పచ్చదనం ప్రాధాన్యాన్ని ప్రతిబింబించారు.పాఠశాల ప్రాంగణం చిన్నారుల ఉత్సాహంతో కళకళలాడింది.ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, ప్రకృతి ఆధారిత వస్తువులు, ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఆకుపచ్చ రంగు జీవనానికి ప్రతీకగా, పర్యావరణ పరిరక్షణలో దీనిద్వారా తీసుకురావలసిన చైతన్యంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ మాట్లాడుతూ "పచ్చదనం మన జీవితానికి ఆధారం. పిల్లలలో చిన్నప్పటి నుంచి ప్రకృతి పట్ల ప్రేమ కలిగితేనే సుసంపన్నమైన జీవన విధానానికి అలవాటుపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఆన్ బేబీ, సీనియర్ సిస్టర్ అని అమ్మ, ప్రైమరీ స్కూల్ కోఆర్డినేటర్ సిస్టర్ ఎల్సీ తామస్ అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకట్ నారాయణ ,

## మధిర మున్సిపాలిటీ 14వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోడ గడియారాల పంపిణీ




**మధిర మన ప్రజావాణి సెప్టెంబర్ 19:**మధిర పట్టణంలోని 14 వ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటం ఉన్న గోడ గడియారాలు 14 డివిజన్ అధ్యక్షుడు బండారి నరసింహారావు ఆధ్వర్యంలో మధిర టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా చేతులు మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా శ్రీనివాసరావు,ఆళ్ల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు,విలేకరి తోట సాయి,వంగవీటి రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు విలేఖరి కోన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## సమాచార బోర్డులు విధిగా ఏర్పాటు చేయాలి : కాసాల



**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి)** :సమాచార హక్కు చట్టం 2005 నిబంధనల ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం యందు అధికారులు విధిగా సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు శాఖల్లో సమాచార బోర్డుల విషయమై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఏండ్ల కిందట బదిలీపై వెళ్లిన సమాచార అధికారుల వివరాలు ఇంకాను బోర్డులపై దర్శనమిస్తున్నాయని, సమాచార బోర్డుల విషయమై నిర్లక్ష్యం తగదన్నారు. కాగా దరఖాస్తుదారులకు సమాచారం అందించు విషయమై నిర్ణీత గడువులోపు ప్రతి సమాచార అధికారి స్పందించాలన్నారు.

## ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి ..

- తమకు రావాల్సిన సరెండర్ లీవ్ బకాయిలు చేయించాలి ..
- బకాయి ఉన్న డి. ఏ లు చెల్లించాలి..






**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సంఘము డిమాండ్ చేసింది. ఈ మేరకు వారి సమస్యలు పరిష్కారం కోసం పలాస మండలములోని పంచాయతీ సెక్రటరీలు మరియు డిజిటల్ అసిస్టెంట్స్ వారంతా సమావేశం నిర్వహించారు . వారి సమస్యలు పరిష్కారం కోసం సమావేశం జరిగింది..ఈ సందర్భంగా ఏపీఎన్జీజీవోస్ అధ్యక్షులు పలాస బోనెల గోపాల్ మాట్లాడుతూ ..ప్రభుత్వం తక్షణమే పిఆర్సి కమిషన్ వేయాలని .. బకాయి ఉన్న డిఏలు తక్షణమే చెల్లించాలని.. మాకు రావలసిన సరెండర్ లీవ్ బకాయిలుఇవ్వాలని కోరారు.పెన్షనర్స్ కు చెల్లించవలసిన క్వాంటం పెన్షన్ను మరియు హెల్త్ కార్డు నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎండిఓ మెట్ట వైకుంఠ రావు ఏపీ ఎన్జీవోస్ సెక్రెటరీ బి.ఉపేందర్ రావ్ ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు ఎల్ శ్రీనివాసరావు అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, పంచాయితీ సెక్రెటరీలు సుధాకర్, సద్గుణ రావు ,కాగేశ్వరరావు ,మీనా కుమారి ,శ్రీదేవి ,ఆశ, రవి రాజకుమార్ డిజిటల్ అసిస్టెంట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పలాస మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు సత్యం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల్ని కలిసి సభ్యత్వ నమోదును మరియు ఎన్జీవో సమాచారాన్ని నమోదు చేయడం జరిగింది.

## పలాస మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులివ్వాలని విజ్ఞప్తి

- చరిత్ర కలిగిన నెహ్రూ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు కోసము వినతి
- మున్సిపల్ శాఖ మంత్రిను కలిసిన పలాస ఎమ్మెల్యే శిరీష
- మౌలిక వసతులు, బీటీ రోడ్ల కనెక్టివిటీకి రూ. 10 కోట్లకు ప్రతిపాదనలు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మున్సిపాలిటీ లోని సమస్యలు పరిష్కారం కోసం తగిన నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను కలిసివినతి పత్రమిచ్చిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 1.5 కోట్లు మున్సిపల్ మంత్రికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేసారు.: ఈ మేరకు అసెంబ్లీ సమావేశం లో విరామం సమయంలో మంత్రి ఛాంబర్ లో ఎమ్మెల్యే శిరీష గురువారం భేటీ అయ్యారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించేందుకు, నెహ్రూ పార్క్ బ్యూటిఫికేషన్, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, బీటీ రోడ్లకు కనెక్టివిటీ తదితర అంశాలను ప్రస్తావించారు. ఇందుకు గాను రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేయాలనివిన్నవిస్తూ ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు. అలాగే జంట పట్టణాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఉద్దానం రక్షిత మంచినీటి పథకం నుంచి 5 ఎమ్మెల్టీ వాటర్ ను మున్సిపల్ ప్రజలకు కేటాయించారని, అయితే ప్రస్తుతమున్న పైప్ లైన్ల సాయంతో 1.5 ఎమ్మెల్టీ వాటర్ మాత్రమే తీసుకోగలుగుతున్నామని, ఈ నేపథ్యంలో పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగడంలేదని ఇక్కడి ప్రజల కష్టాలను ఆయనకు వివరించారు. ఇందుకుగాను సూది కొండ తదితర ప్రాంతాల్లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను, పైపు లైన్లను అమృత్ 2.0 నిధులు ద్వారా నిర్మించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ శాఖ అధికారులు రూ. 1.5 కోట్లతో అంచనాలు తయారు చేశారని, ఆ ప్రతిపాదనను మంత్రి నారాయణకు అందజేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రిని అభ్యర్థించారు. అయితే ఈ అంశంపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు.

## మెడికల్ కాలేజీలు పిపిపి విధానం రద్దు చేయాలి

- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి.,
- పి డి ఎస్ యు విజృంభణ డిమాండ్



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కాలేజీలు పిపిపి విధానాన్ని రద్దు చేయాలని,అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తు గురువారం నాడు కాకినాడ జిల్లా సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ )ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్‌లి(పీపీపీ)విధానంలో ప్రైవేట్ వారికి అప్పచెప్పడాన్ని పి డి ఎస్ యు విజృంభణ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. ఈ కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉంటే 2400 మెడికల్ సీట్లు వస్తాయని,ఈ సీట్లను కన్వీనర్ గారే కేటాయిస్తారని,ఈ 2400 సీట్లకు ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు వస్తాయని ఆయన తెలిపారు. ఇదే పిపిపి కి వెళ్తే ప్రైవేట్ కాలేజీలతో సమానమని, ప్రైవేట్ కాలేజీలో 50% మాత్రమే కన్వీనర్ కోటా లో వస్తాయని,ఆ 50% సీట్లలో కూడా ఎవరికైతే రేషన్ కార్డు కలిగి ఉంటుందో లక్షల్లో ఫీజులు చెల్లించాలని, కాబట్టి సామాన్యులు ఈ విధానంలో మెడికల్ సీట్లు సంపాదించలేరని,దీనివల్ల సగం సీట్లకు మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తారని ఆయన తెలిపారు. గతంలో వైయస్ జగన్ 10 కాలేజీలను సెల్ఫ్ ఫైనాన్స్ స్కిల్ కి ఇస్తానని అన్నారు కానీ అది కూడా ప్రమాదమే. అయితే ఇదే లోకేష్ గారు ఇది కరెక్ట్ కాదని, ఇది వైద్య విద్యని ప్రమాదంలోకి నెట్టి వేస్తుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నా నిర్వహించడం జరిగిందని, అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని రద్దు చేస్తానని కూడా చెప్పడం జరిగింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య విద్యని ఇంకా ప్రమాదంలోకి నెట్టివేస్తుందని ఆయన విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలోకి రాగానే ఇంకొక మాట చెబుతున్నారని ఆయన విమర్శించారు. ఈ పి పి పి విధానం సూపర్ సిక్స్ లో భాగంగా వైద్య విద్యని వ్యాపారం చేసి,ఫీజుల రూపంలో దోపిడీ చేసే కార్పొరేట్లకు ఇచ్చే కొత్త పథకం అని ఆయన విమర్శించారు..అందుకే ఈ పీపీపీ విధానం రద్దు చేయాలని,మొత్తం సీట్లన్నీ ప్రభుత్వ చేతుల్లోనే ఉండాలని, కన్వీనర్ గారే కేటాయించాలని, మెరిట్ ప్రాతిపదికన అన్ని వర్గాల విద్యార్థులకు గవర్నమెంట్ పరంగా సీట్లు కేటాయించాలని,ఫీజులు వసూలు చేయకూడదని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు




**రాయికల్:సెప్టెంబర్18 (ప్రజావాణి) :**రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు డీజే చప్పులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ..... ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు,విసనకర్రలు, చిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని దుర్భర జీవనం సాగిస్తున్నామని అన్నారు.ఇతర రాష్ట్రాలలో మేదరులు (మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తమ కులస్తులం చాలా నష్టపోతున్నామని, తమనుఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు.మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవన నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని,మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు.వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు.50 సంవత్సరాలు నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూరు చేయాలన్నారు.గడ్డి జాతికి చెందిన వెదురును ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర (మేదరి) సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్,పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీనర్సయ్య ,రాజేశం,చంద నర్సయ్య, ఆశాలు,మల్లయ్య,ప్రతాప్,కనికరపు స్వామి, సాయిలు ,రాజేశం, శేగంటి శేఖర్,గోపి,రాజు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు పట్టణంలోని పలు షాపులను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం




**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి):**గురువారం చండూరు మున్సిపాలిటీ పరిధిలో గల హొటల్స్, బెకరి లు, చికెన్, మటన్, ఫాస్ట్ ఫుడ్ షాపులపై తనిఖీ నిర్వహించడం జరిగింది. తనిఖీ లో నాణ్యత పాటించకుండా, సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల తో షాపు ల యాజమానులు వ్యాపారం నిర్వహించడం జరుగుతుంది. తనిఖీ లో నాణ్యత పాటించని, సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిస్తున్న హొటల్స్, బెకరిలు, చికెన్, మటన్, ఫాస్ట్ ఫుడ్ యాజమనుదారులకు మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం రూ. 13,500/- లు జరిమానా విధించడం జరిగింది. ఈ తనిఖీలో వార్డ్ అధికారులు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఏ. సాయిభారద్వాజ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్స్ జి. మహేష్, జి. రమేష్ పాల్గొనడం జరిగింది.

# అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు
- సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు
- నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల








ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి :సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్‌లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు.తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు.అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు.బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు.రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు.నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామా లను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రితో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు.అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు.వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదాయిని పాఠశాలలో ప్రీ-ప్రైమరీ మార్కెట్ డే వేడుకలు









నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి):బుధవారం నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలోని కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాలలో మార్కెట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ వస్తువులు అమ్ముతూ కొంటూ మార్కెట్ వాతావరణాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సహకరించి వారిలో సృజనాత్మకత ధైర్యం ఆత్మవిశ్వాసం పెంపొందేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 20న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్

ఖమ్మం బ్యూరో ప్రతినిధి, మన ప్రజావాణి :జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో ప్రొడక్షన్ ట్రైనిగా ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 20న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 సంవత్సరంలో పాస్ ఔట్ అయిన ఇంటర్ ఎంపీసీ/ బైపీసీ,ఎం.ఎల్.టి.బ్రిడ్జి కోర్సు/ ఫార్మాటెక్ అర్హత గల 18 నుండి 25 సంవత్స రాల వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేలు ఉంటుం దని అన్నారు. అంతేకాకుండా డిగ్రీ బి.ఎస్సీ చదువు కోవడానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మొత్తం 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9154679103 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కూనవరం పంచాయతీ నిధులు స్వాహా



ప్రజావాణి ప్రతినిధి కూనవరం సెప్టెంబర్18: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలోని కూనవరం పంచాయతీ టేకులబోరు గ్రామం %ంఽ% కాలనీ మాల మహానాడు,దళిత సంఘాల ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత నాయకుడు కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ కట్టం రాజమ్మ గారు మరణించడం తో ఉపసర్పంచ్ నుండి సర్పంచిగా ప్రమోషన్ తో వచ్చినా మల్లంపల్లి నాగ సత్య హేమంత్ గాంధీ పంచాయతీ నిధులు పూర్తిగా స్వాహా చేసి నేను స్వచమైనా వ్యక్తి నీ నాకేమి తెలియదు అని చేతులు దులుపుకునే విధంగా మాట్లాడం చాలా విడ్డూరంగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఉన్న నిబంధనల మేరకు స్థానికంగా ప్రజా ప్రతినిధిగా పదవిలో ఉన్నా వ్యక్తి చనిపోతే సంబంధిత అర్హత ఉన్న ప్రజా ప్రతినిధి ఆరు నెలల పాటు ఆ యొక్క విధులను నిర్వహిం చడానికి కలెక్టర్ గారి స్థాయి ప్రభుత్వ అధికారులు రాజ్యాంగ బద్ధమైనా నిబంధనల మేరకు ఆర్డర్ తో ఉపసర్పంచిని సర్పంచ్ గా నియమిస్తారు.ఆర్డర్ ఆరు నెలల్లో పూర్తవుతుంది. స్థానికంగా అక్కడ ఎలక్షన్ జరగకపోతే మరల ఆర్డర్ ఇస్తారు. నేను స్వచ్ఛమైన వాడిని నన్ను ప్రభుత్వ అధికారులు నియమించారు అని చెప్తున్నారు కానీ ఆర్డర్ కాపీలు మాత్రం బయటకు చూపించట్లేదు అని అన్నారు. పంచాయతీలో చేసేటటువంటి వర్కులకు సంబం ధించి గ్రామ సభ నిర్వహించి గ్రామ సభలో తీర్మానం చేసి పాలకవర్గంతో సంతకాలు పెట్టి సంబంధిత వర్క్ ను లైసెన్స్ ఉన్న కాంట్రాక్టర్ కి ఇయ్యాల్సింది పోయి సామరస్యంగా వర్కులు జరిగినట్టు రికార్డు రాసుకొని అమాయకులు దళితుల పేరు మీద డబ్బులు డ్రా చేస్తున్నటువంటి దుర్మార్గమైనటువంటి దృచర్యకు వీళ్ళు ఒడిగడుతున్నారు అని అన్నారు.పంచాయతీలు వర్కులు చేయకుండా చేసినట్టు, అక్కడక్కడ అరకొర పనులు చేసి లక్షల రూపాయలకు బిల్లు చేసుకుంటున్నటువంటి దుస్థితి ఈ పంచా యతీలో చాలా స్పష్టంగా కనబడుతుంది అన్నారు.వర్కులకు సం బంధించి తీర్మానాలు ప్రవేశపెట్టేముందు వార్డు నెంబర్లకు మీటింగ్ ఉందనే పేరుతోనే తెల్ల పేపర్ల మీద సంతకాలు పెట్టిం చుకుని వాళ్ళ ఇష్టను సారంగా వర్కులు చేయకుండా చేసినట్టు బిల్లులు చేసుకున్నటువంటి పరిస్థితి ఉందని ఇది చాలా దారుణం అని అన్నారు. కూనవరం రుద్రంకోట మధ్య పడవ రేవు పాటకు సంబంధించి ఈ సంవత్సరం పాట దారుడు 43 లక్షలు పైచిలుకు డబ్బులు చెల్లిస్తే కనీసం వాళ్లకి పంచాయతీ నుండి రసీదు కూడా ఇచ్చినటువంటి దాఖలాలు లేవు అని,లిక్విడ్ క్యాష్ రూపంలో తీసుకొని ఆ డబ్బులు ఏం చేశారు కూడా కనీసం వార్డ్ నెంబర్లు కూడా తెలవనటువంటి దుస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు మోతుకూరి వెంకన్న, పుట్టి కృష్ణార్జునరావు, భూపతి దుర్గారావు మహిళలు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో 'చేపల పులుసు సంచార విక్రయ వాహనం' ప్రారంభం చేసిన ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు



పెద్దపల్లి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 19 పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామంలోని వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో "సహకార ఇందిర మహిళ శక్తి మహిళ భరోసా సమాఖ్య" ఆధ్వర్యంలో చేపల విక్రయానికి వినూత్నమైన సంచార వాహనాన్ని గౌరవ ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఈ వాహనాన్ని ప్రారంభించారుఈ సంచార విక్రయ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నేరుగా వారి ఇంటి వద్దకే శుభ్రంగా తరిగిన చేపలు మరియు ప్రసిద్ధమైన చేపల పులుసును సరసమైన ధరకు అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటుగా ఉండేలా, గ్రామీణ అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.ఈ వాహనం ప్రారంభంతో పాటు మహిళా శక్తి సమాఖ్య సభ్యులకూ శిక్షణ, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ మద్దతు లభిస్తున్నాయి. ఇది ఒక వైపున మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం భక్తులకు పెట్టడం మహాత్మ్యాగ్యం...

- అలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు.
- చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు.





యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 18 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మానేపల్లి హిల్స్ భువనగిరి నందు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో ప్రతిష్టాపన చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తుల తాకిడి రోజురోజుకి పెరగడంతో స్వామివారి నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమం వేల సంఖ్యలో వచ్చిన భక్తులు స్వీకరించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం దేవస్థానంకు కూత వేటు దూరంలో వెలసిన స్వర్ణగిరీశునికి దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నిత్యం రెండు నుంచి ఐదు వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని అన్నం పరబ్రహ్మ స్వరూపం అది భక్తులకు అందించడం మహాభాగ్యమని , ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అడుగడుగునా మంచినీటి సౌకర్యాలు , విశాలమైన పార్కింగ్ స్థలంతో సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ నిర్మాణం చేయబడిందన్నారు. అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు మాట్లాడుతూ ఈ స్వర్ణగిరి ఆలయం భవిష్యత్తులో తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచనుందని నిత్యం వేల మందికి అన్న ప్రసాద వితరణ చేయడం చాలా గొప్ప విషయమని , స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న తిరుపతి శ్రీనివాసుని దర్శించుకున్న అనుభూతిని పొందామని , ఆలయంలో ముఖ్యంగా జల నారాయణుడు వచ్చిన భక్తులను ఆకట్టుకుంటున్నట్లు భక్తులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# పలాస లో జరిగిన స్వచ్ఛ సేవ ర్యాలీ..




పలాస ప్రజావాణి ప్రతినిధి :మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ ర్యాలీను నిర్వహించారు.పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీ నడిపేన రామారావు ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా పలాస జీడిపిక్క సెంటర్ వద్ద నుండి ఆర్టీసీ కాంప్లెక్స్,వరకు ర్యాలీని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పుర ప్రజలకు పరిసరాల పరిశుభ్రత మరియు ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాలను వివరించడం జరిగింది. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా సింగిల్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం గురించి అవగాహన కల్పిస్తూ మరియు ప్లాస్టిక్ లేని సమాజానికి నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్లాస్టిక్ వాడకం పై పూర్తిగా నిషేధం అమల్లో ఉందని ప్లాస్టిక్ రహిత రాష్ట్రం గా మరియు ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని పలాస-కాశీబుగ్గ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆయన తో పాటు శానిటరీ సెక్రెటరీలు, శానిటేషన్ సూపర్వైజర్లు, పారిశుధ్య కార్మికులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీనివాసుడికి తిరుప్పావడ సేవ...

- అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం.





యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 18 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:కలియుగ ప్రత్యక్ష దైవమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని , లడ్డు , వడ, తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం మాడవీధులలో స్వామి వారిని ఊరేగిస్తూ తిరివీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం దీప కాంతుల నడుమ ఉయ్యాలపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీనివాసుడు. చూసి తరించిన భక్తజనం. ఈరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు తెలియజేశారు.

# యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ...

- భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి.
- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి.




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 18 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువార రోజు యాదగిరిగుట్ట మండల తహశీల్దార్ కార్యాలయం ను జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. భూ భారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. 22 ఏ , రేషన్ కార్డులు , ఎలక్షన్ క్లెయిమ్స్ పరిశీలించి కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. యాదగిరిగుట్ట మండల కేంద్రంలో జరుగుతున్న జిఐఎస్ మ్యాపింగ్ పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మూసీలో కొట్టుకొచ్చిన మృతదేహం...

- మృతుడి ఎడమ భుజంపై త్రిశూలం పచ్చబొట్టు.




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 18 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం బీమా లింగం కత్వా వద్ద మూసి ప్రవాహం ఒక్కసారిగా కల్లోలం రేపింది. ప్రవాహానికి కొట్టుకొచ్చిన గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం ఆ ప్రాంతంలో కలకలం రేపింది.స్థానికులు మృతదేహాన్ని గమనించి వెంటనే వలిగొండ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రాథమికంగా మృతుడు వయసు సుమారు 50 నుండి 60 సంవత్సరాల మధ్యగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే మృతదేహం బాగా ఉబ్బిపోవడం తో గుర్తింపు దొరకడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. మృతుడి ఎడమ భుజంపై త్రిశూలం పచ్చ బొట్టు ఉన్నట్లు తెలిపారు. అయితే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు బయటపడేలా చుట్టుపక్కల స్టేషన్లకు సమాచారం పంపినట్లు వలిగొండ మండల ఎస్ఐ తెలిపారు.

# దేవదాయ మాజీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి)** చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ బోయపల్లి సురేందర్ గౌడ్, యాదయ్య గౌడ్ కుటుంబాన్ని మునుగోడు బిఆర్ఎస్ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆయన గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల సురేందర్ గౌడ్ తల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ మృతి చెందడంతో దశ దిన కర్మ లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంతపు మధుసూదన్ రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ , బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ , ఉపాధ్యక్షులు కూరపాటి సుదర్శన్, బోయపల్లి అనంత్ కుమార్, కూరుపాటి లక్ష్మయ్య,తేలుకుంట్ల జానయ్య , బోయపల్లి రమేష్ , ఇరిగి రామన్న, బోడ శ్రీకాంత్, దాసరి వెంకటయ్య, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రక్త దానం చేసిన సమీర్



**కోరుట్ల,సెప్టెంబర్ 18(ప్రజా వాణి)** జగిత్యాల జిల్లా లో ఎవ్వరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంది అంటే వారికీ ముందుగా గుర్తొచ్చేది కోరుట్ల సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులే వీళ్ళకి ఫోన్ చేస్తే కచ్చితంగా గ్రూప్ ఏదైనా,రక్త దాతలకు ఫోన్ చేసి ఇప్పిస్తారు అన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడ్డది. దీనికి ముఖ్య కారకుడు సొసైటీ వ్యవస్థాపకుడు ఆమెర్ ఖాన్ సాబ్.మా సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా రక్తందానం చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది అని చెప్పారు.ఇలాగే యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రాణదాతలుగా మారాలని సొసైటీ అధ్యక్షులు ఖాన్ సాబ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సయ్యద్ నజీమ్,షాను,షాఖాన్,సొసైటీ రైటర్ సమీద్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ భీ-పడాయి భీ 3వ రోజు శిక్షణ ముగింపు కార్యక్రమం




**రాయికల్: సెప్టెంబర్18 (ప్రజావాణి) :** రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం రాయికల్,ఇటిక్యాల,అల్లీపూర్ మరియు తాటిపల్లి సెక్టార్ల అంగన్వాడీ టీచర్లకు పోషణ్ భీ-పడాయి భీ 3వ రోజు ముగింపు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (దివ్యంగా పిల్లలు) నవచేతనలో దివ్యంగా పిల్లలను ఎన్ని రకాలుగా విభజించవచ్చునని,పుట్టిన పిల్లలను ముందుగానే వికలాంగత్వం ఎలా గుర్తించాలనే విషయాలను ప్రొజెక్టర్ ద్వారా పిపిటి, వీడియోలను అంగన్వాడీ టీచర్ అందరికి చూపించి అర్థం అయ్యే విధంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బింగి చిరంజీవి,ఎంపివో సుష్మా, ఐఈఆర్ పి జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపివో మమత,ఏ సిడిపివో సనా సుల్తానా,సూపర్వైజర్లు పద్మావతి,లావణ్య,సువర్ణ, రాధ,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ డిమాండ్

**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి సెప్టెంబర్ 18:** ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ 18వ మహాసభని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల కార్యదర్శి నేర్రకంటి హరీష్ అధ్యక్షతన స్థానికంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పో నుకుల సుధాకర్, పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ: ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలని నానాటికి విద్యారంగా ప్రమాణాలు దిగజారుతున్నాయని, ప్రభుత్వం పాఠశాలలు, హాస్టల్లు సమస్యలు ఊబిలో కూరుకుపోయాయని, ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలని ,విద్యాశాఖ మంత్రి నియమించాలని వెంటనే పెండింగ్లో ఉన్న 8000వేల కోట్ల స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ లేక ప్రైవేట్ ఇంజనీరింగ్ ,పీజీ ,డిగ్రీ ,ఫార్మసీ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజా పాలన అన్ని అధికారంలోకి వచ్చిన అధికార ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను







చూపిస్తుందని, ప్రతి హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయులను నియమించాలని, గత 8 నెలలుగా పెండింగ్లో ఉన్న మేస్ కాస్మెటిక్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ప్రతి హాస్టలో స్కావెంజర్స్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు, వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేస్తామని, వెంటనే పెండింగ్లో ఉన్న 8000 వేల కోట్ల ఫీజు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోతే స్థానిక ఎలక్షన్స్ లో అధికార పార్టీకి ఎదురు దెబ్బ తప్పదు అని హెచ్చరించారు, మరియు శుక్రవారం జరిగే పాలేరు డివిజన్ మహాసభకు అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ,మేధావులు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శీలం ఉమేష్, బోడ వెంకట్, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్రి సాయి, ప్రవీణు ,రాము పాల్గొన్నారు.

# రామగుండం ఈఎస్ఐ హాస్పిటల్, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే ఎందుకు స్పందించరు?

- ఎంపీ హెూదాలో వివరాలు అడిగితే ఇంత నిర్లక్ష్యమా?
- ఎంపీకే సమాధానం ఇవ్వకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారు.

**రామగుండం మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 19:** ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పై ఆగ్రహం వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.: పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కుగా శ్రీహర్షపై ఫైర్ అయ్యారు.కలెక్టర్ వైఖరి పై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే నా దగ్గర లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్ లు చేసిన రిప్లై ఇవ్వకపోవడం పట్ల కలెక్టర్ కుల శ్రీహర్ష పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి లో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో



కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు.మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు.దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని ఎంపీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ప్రశ్నించారు.రామగుండం ఎయిర్ పోర్ట్,%జుూ×% ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీ హెూదా లోనే వివరాలు అడిగితే ఇవ్వలేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ప్రజల కొరకు ఎన్నికైన నేను ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాసేవ చేసేందుకే ఎంపీగా ఉన్నానని కలెక్టర్ పై మండిపడ్డారు.ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలనేది రిక్వెస్ట్ కాదని కలెక్టర్ గా మీ బాధ్యత అని గుర్తుకు చేశారు.ఎవరైనా ఎంపీ చెప్పిన పనులకు చేయొద్దని నిబంధనలు ఏమైనా పెట్టారా అని కలెక్టర్ ను ప్రశ్నించారు.దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఏమి సమాధానం ఇవ్వాలో నోటి నుండి మాట రాలేదు.వెంటనే అక్కడి నుండి వెనుతిరిగి వెళ్ళిపోయారు.

# కాంపెల్లి కనకేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజనవసతి కార్యక్రమం

- పాల్వంచ రైతులకు సరిపడా యూరియ అందించండి.
- కాంపెల్లి కనకేష్ పటేల్

**భద్రాద్రి జిల్లా బ్యూరో/పాల్వంచ (మన ప్రజావాణి) :** యూరియ బస్తాల కోసం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద ఉదయం నుండి వేచి ఉంటున్న రైతు సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ 4వ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, జిల్లా నాయకులు భూక్య చందు నాయక్ లు హాజరయ్యారుఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని, అందుకే వారికి గత నాలుగు రోజుల నుండి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు కష్టపడి పంటలు పండిస్తేనే సమాజంలోని ప్రతి ఒక్కరికి అన్నం దొరుకుతుందని, అలాంటి రైతులే పస్తులు ఉండాల్సి వస్తే కళ్ళ ముందు చూస్తూ ఎలా వారికి సహాయం చేయకుండా ఉంటామని, రాబోయే రోజులలో పాల్వంచ సొసైటీ ఆఫీస్ వద్ద రైతులు భోజనాల కోసం ఇబ్బంది పడితే ఇలాగే భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. సమాజంలోని సహృదయంగల దాతలు రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పాల్వంచ పట్టణ, మండలంలోని రైతులకు సరిపడా యూరియాని





తక్షణమే అందించాలని, యూరియా అందక పొలాలు ఎండ పోతున్నాయని, రైతులకు ఒక్క బస్తా యూరియా ఇవ్వడం వల్ల ప్రయోజనంలేదని, రైతులకు తగినంత యూరియా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు .గురువారంరోజు రైతులకు భోజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినటువంటి లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, జిల్లా నాయకులు భూక్య చందు నాయక్ లు మాట్లాడుతూ గత 50 రోజులుగా యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించడం ఈ ప్రభుత్వానికి సాధ్యపడటం లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతుల పడుతున్న బాధను చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో తన సొంత డబ్బులతో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా పాల్వంచలో రైతులకు గత 4 రోజులుగా మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయడం సంతోషకర మని, అన్నం పెట్టే అన్నదాతలకే భోజనాలు ఏర్పాటు చేస్తున్నటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ కు రైతుల తరపున, బిఆర్ఎస్ పార్టీ తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, కాంపెల్లి నవీన్, కనకరాజు, గజ్జెల రితిక్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, బర్ల క్రాంతి, వంశీ, పిల్లి సాయి, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ బాల్స్ తో.. దోమల నివారణ...!

- వినియోగించని వస్తువులో నీటి నిల్వ ఉండరాదు
- వైద్యులు డాక్టర్ వొడ్నాల రజిత



**రాయికల్: సెప్టెంబర్18(ప్రజావాణి) :** వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్ బాల్స్ తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు.గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ కుంట,వీరాపూర్ క్లబ్ రోడ్డు లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరువులు,కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉండడం వల్ల దోమలు వాటిని ఆవాసంగా మలుచుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే నూనె నీటి ఉపరితలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు. తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి,డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు సూచించారు.ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారుచేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు,అధికారులు,పట్టణ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు వాసం రవికాంత్,పురె శ్రీధర్,మచ్చ శేఖర్,వాసం రాజేందర్,మోసరపు సంతోష్, రాంచంద్రం,కొండవత్తిని శ్రీధర్,తుంపేట రాజేష్,రాంబాబు,నాయిని మహేష్,రమణ,చిలివేరి దేవరాజం,కదార్ల శ్రీనివాస్,సామల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా నాగండ్ల

- ఏకగ్రీవ ఎన్నిక పట్ల వ్యక్తం అవుతున్న అభినందనలు.
- జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతా.
- ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తాను.
- ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి.
- డీజేఫ్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల.





**పెద్దపల్లి,గోదావరిఖని,సెప్టెంబర్ 18:**డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఏక గ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్నిక అనంతరం ఆ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ...... జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతాను అని అన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తానని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్, ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఉచిత బస్ పాస్, 75% రిజర్వేషన్ తో దేశమంతా తిరిగే విధంగా ట్రైన్ పాస్ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకి అవసరం మేర ఇంటి నిర్మాణం కొరకు 100% సబ్సిడీతో 5 లక్షల రుణాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుతో పాటు తన కుటుంబానికి సైతం కార్పొరేట్ ఆసు పత్రుల్లో సైతం ఉచితంగా వైద్యం అందించే హెల్త్ కార్డు ఇవ్వాలని డి మాం డ్చేశారు.త్వరలోనే డిజెఎఫ్ డిమాండ్లన్నింటినీ జిల్లా మంత్రులకు,ఎమ్మెల్యేలకు మెమోరాండంగా సమర్పిస్తామని అన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

- ఇల్లందు డిఎస్పీ చంద్రభాను
- వినోభానగర్లో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం





**భద్రాద్రి జిల్లా బ్యూరో/ఇల్లందు (మన ప్రజావాణి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో గురువారంరోజు ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని వినోభా నగర్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 70 ద్విచక్ర వాహనాలను, 03 ఆటోలను, ఒక కారును సీజ్ చేయడం జరిగింది. అనంతరం వినోభా నగర్ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి

- ఖమ్మంలో నిట్, ఐఐటీ విద్యార్థినుల కొరకు తొలి మెనారిటీ సొసైటీ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్
- ఖమ్మం టి.జి.ఎం.ఆర్.జె.సి. బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు.ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రి, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షలో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామార్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు.సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడినీ దూరం చేసుకోవాలని అన్నారు.ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని,ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని,పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలక్ట్ కావడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్లోబల్ విస్తరణ ప్రాజెక్టులకు ఎస్బీఐ సహకారం

- ముంబయిలో ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టితో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ భేటీ
- సింగరేణి విస్తరణ ప్రాజెక్టులకు లోన్లు ఇవ్వాలని కోరిన సీఎండీ ఎన్.బలరామ్
- సింగరేణి అభివృద్ధి ప్రాజెక్టులకు సహకారం ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి
- దశాబ్దాలుగా సింగరేణికి లీడ్ బ్యాంక్ గా వ్యవహరిస్తున్న ఎస్బీఐ






**తెలంగాణ రాష్ట్ర బ్యూరో/మన ప్రజావాణి :** సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గురువారంరోజు ముంబయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీజీఎం శైలేష్ ఉన్నితన్ లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. “సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించబోతోంది. ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించింది. దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతోంది. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించింది. అలాగే పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది” అని సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు.ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణి తో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు. ఎస్బీఐతో దశాబ్దాల బంధం సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75శాతం కార్మికులకు ఎస్బీఐలో నే ఖాతాలు ఉన్నాయి. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్బీఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

# ఆశ్రమ హాస్టల్ డైలీవేజ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయండి

- డైలివేజ్ దీక్షకు సంగిభావం తెలిపిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్




**భద్రాద్రి జిల్లా బ్యూరో/చర్ల (మన ప్రజావాణి):** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ హాస్టల్ డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని గత 7 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. గురువారం రోజు చర్ల మండలం ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల ఎదుట ఆశ్రమ హాస్టల్ డైలీవేజ్ వర్కర్లకు సంగిభావం తెలిపారు.ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ ఆశ్రమ హాస్టల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, డిఏలు, పియఫ్, ఇన్సూరెన్సులు పెరుగుతున్న మార్కెట్ రెట్లకి తగినవిధంగా జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.లేకుంటే ఆశ్రమ కార్మికులతో కలిసి ఉద్యమంను ఉదృతం చేసి మంత్రులను అడ్డుకుంటామని తెలిపారు. 64 జీవోని రద్దుచేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు కూడా తక్షణమే చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఈ సమస్యను పరిష్కరించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సమస్యలు రాకుండా డైలీ వేజ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని, సమ్మె విరమింపజేయాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సమస్యలు కూడా పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు, వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ



**నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి):** చండూర్ మండలంలోని నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల దనంజయ అన్నారు. గురువారం నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ నల్లగొండడిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్మట గ్రామానికి ఉదయం ఏడు గంటలకు నల్లగొండకు పోవడానికి, సాయంత్రం నాలుగు గంటలకు నల్లగొండ నుండి నేర్మట కు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గతంలో మా గ్రామానికి బస్సు వచ్చేది అని, రోడ్డు పక్కల కంప చెట్లు ఉండడం వల్ల బస్సును బందు చేశారని, ఇప్పుడు రోడ్డు పక్కల కంప చెట్లు తొలగించారని ఆయన అన్నారు. కరోనా సమయంలో కూడా మా గ్రామానికి బస్సు ఉండేదని, గత కొంతకాలంగా బస్సు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై ఆర్టీసీ అధికారులకు సమస్యను విన్నవించగా వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ హామీ ఇవ్వడంతో ఆయన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ఉదయం ఏడు గంటలకు వచ్చే బస్సు మన గ్రామానికి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ సంఘం మండల అధ్యక్షులు నాగిళ్ల శంకర్, గ్రామ ప్రజలు ఈరటి వెంకటయ్య, శంకర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వాహనాలు వద్దు ఆర్టీసీ ముద్దు

- ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదం




**కోరుట్ల,సెప్టెంబర్ 18 (ప్రజా వాణి)** కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేయాలని ఆర్టీసీ ప్రయాణం సురక్షితం సుఖవంతంగా ఉంటుందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటన లో తెలిపినారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి రెండు రాజధాని ఏసీ బస్సులు ఉండేవని ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణతో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి ప్రతిరోజు నాలుగు బస్సులు (2ఏసీ..2 నాన్ ఏసీ) నడుస్తున్నాయన్నారు. కోరుట్ల నుండి కనిగిరి పామూరు కనిగిరి – వింజమూరు కూడా రెండు బస్సులతో మొదలై ప్రయాణికుల మంచి ఆదరణతో నాలుగు సూపర్ లగ్జరీ బస్సులు నడుస్తున్నాయన్నారు. కానీ ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో ఈరోజు లేదా రేపు కోరుట్ల నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు మరియు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్లకి ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుందని.వెళ్లేవారు ఉంటే కాల్ చేయండి అని మెసేజ్ లు వస్తున్నాయి. అలాగే కనిగిరి –పామూరు ఆంధ్ర సర్వీస్ లకు కూడా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నాయన్నారు. ఈ మెసేజ్ లను చూసి కాల్ చేసి ఆ ట్రావెల్స్ లలో వెళ్ళిపోతున్నారు. కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్ కి వెళ్లే వారి సంఖ్య, కనిగిరి–పామూరు– వింజమూరు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయింది. కావున బస్సులు కూడా తగ్గిపోయే అవకాశం ఉందని ప్రజలందరూ కూడా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేసి సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని పొందాలని. ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులును పెంచే అవకాశం ఉంది. కావున ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా.ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యాయతతో ప్రేమతో ఆదరించి ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేసి సురక్షితంగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరాలని ప్రజలందరికీ తెలిపారు.

# సీబీఐ రాకతో మంథని బిఅర్ఎస్ లో మొదలైన కలవరం

- అడ్వకేట్ దంపతుల హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన సిబిఐ బృందం.
- గట్టు వామన్ రావు తండ్రి నుంచి వివరాల సేకరణ.



**మంథని ప్రతినిధి, మన ప్రజావాణి సెప్టెంబర్ 18:**లాయర్ దంపతులైన గట్టు వామన్ రావుల జంట హత్య దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే. అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ ప్రారంభమైంది.గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు విచారణ చేపట్టారు.హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు.వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సీబీఐ అధికారులు విచారణ ప్రారంభించారు.అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు,వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సీబీఐ అధికారులు సేకరించారు.హత్య జరిగిన ప్రదేశాన్ని సీబీఐ బృందం పరిశీలించింది.మంథనికి సీబీఐ ఎంట్రీ ఇవ్వడంతో ఏం జరుగుతుందోనని రాష్ట్రం,జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ అసలైన నేరస్థులకు శిక్ష పడుతుందో వేచి చూడాల్సిందే.

శుక్రవారం , సెప్టెంబర్ 19 , 2025
మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



# మరణించిన...బాపు చూపు సజీవం..!

- అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధ రైతు.
- తండ్రి చూపును బతికించేందుకు కార్నియాలు దానం చేసిన కొడుకులు.
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరణ.





**రామగిరి, మన ప్రజావాణి సెప్టెంబర్ 18:**పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన పెంద్రు బుచ్చిరెడ్డి 77 అనే వృద్ధ రైతు ఆరోగ్యంతో గురువారం మృతిచెందాడు.బుచ్చిరెడ్డి చూపును బతికించేందుకు ఆయన కొడుకులు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకొని ఇద్దరు అందులకు చూపును ప్రసాదించేందుకు తండ్రి కార్నియాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. .పెంద్రు బుచ్చిరెడ్డికి భార్య భాగ్యమ్మ,కూతురు అల్లుడు రత్నమాల మహేందర్ రెడ్డి, కొడుకులు కోడలు మైపాల్ రెడ్డి వనిత,రఘుపాల్ రెడ్డి లావణ్య తోపాటు మనమండ్లు, మనమరాళ్లు ఉన్నారు. అనారోగ్యంతో ఉన్న బుచ్చిరెడ్డి,గోదావరిఖని గౌతమ్ నగర్ లో నివాసం ఉంటున్న చిన్న కొడుకు రఘుపాల్ రెడ్డి దగ్గర ఉంటున్నాడు.గురువారం అపస్మారక స్థితిలో ఉన్న తండ్రిని హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు.తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరికీ చూపును ప్రసాదించడానికి,తన తండ్రి కళ్ళను బ్రతికించు కునేందుకు పెద్దకొడుకు మహిపాల్ రెడ్డి తండ్రి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించు కున్నాడు,ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పి వారిని ఇప్పించారు.అప్పటికే సదాశయ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అవయవదానంపై అవగాహన కలిగి ఉన్న మహిపాల్ రెడ్డి తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు.విషయం తెలిసిన మమత ఆస్పత్రికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ టీ.వీ. రాజశేఖర్ రెడ్డి,లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మెన్ కజంపురం రాజేందర్ వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసుకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన వాసు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, వారి స్వగ్రామమైన రామయపల్లిలో బుచ్చిరెడ్డి కార్నియాలను సేకరించేందుకు ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్ ద్వారా తరలి వెళ్లారు. మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. నేత్రదాతకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విషాదంలో కూడా మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించడానికి,మృతుని నేత్రాలను సజీవంగా ఉంచేందుకు కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మచారి,ప్రచార కార్యదర్శి వాసు,జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి తదితరులు అభినందించారు.

# సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులోని ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్స్ లు



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి:** ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హతగల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సికి, ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బికి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్లు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ–డిలో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వడానికి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సిలో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–బికి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు.ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి, 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష, అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ%–%డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సికి ఖాళీలను బట్టి ప్రమోషన్ లను కల్పిస్తుండేవారు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సిలో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బికు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించారు. ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి గా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుంది.ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

# బిసీ నేత ధనుంజయ నాయుడుకు అభినందన

- ఘనంగా సన్మానించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సభ్యులు



**చిలుకూరు సెప్టెంబర్18(మన ప్రజావాణి):**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ధనుంజయ నాయుడును సిపిఐ రాష్ట్ర కౌన్సిలకు ఎన్నుకోవడం పట్ల సూర్యాపేట జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చిలుకూరులో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.....దేశంలో రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైందని ఇవాళ దేశవ్యాపితంగా అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకున్నాయని, ఒకప్పుడు మనదేశంలో స్వాతంత్ర కాంక్షతో ఉద్యమిస్తే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని ఆ తరువాత నిజాం రాజును తరిమికొట్టి హైదరాబాదు రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయాలని తెలంగాణ సాయుధ పోరాటం చేపట్టి దేశంలో విలీనం చేశామని ఇటీవల కాలంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షతో సకల జనులు సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అయితే స్వాతంత్ర ఫలాలు కొందరికే దక్కుతున్నాయని రాజ్యాంగ లో ఉన్న హక్కులు సాధించుకునేందుకు ఇప్పుడు బీసీ ఉద్యమాలు ఊపందుకున్నాయని మేమెంతో మాకంతా వాటా కావాలని అటు చట్టసభల్లోనూ స్థానిక సంస్థల్లోనూ విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ సాధించుకునేందుకు బీసీలు ఒక్కరొక్కరుగా ఐక్యమవుతున్నారని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు.ఇవాళ ఏ రాజకీయ పార్టీ అయినా ఏ రాష్ట్రమైనా ఎక్కడైనా బీసీల మాట లేకుండా బీసీల ప్రస్తావన లేకుండా ముందుకు వెళ్లే పరిస్థితి లేదని ఇది బీసీలు సాధించిన మొదటి విజయమని మరింత ఐక్యతతో ముందుకు సాగితే అనుకున్నది అనుకున్నట్టుగా బీసీ రాజకీయ రిజర్వేషన్ సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య నేతృత్వం వహించగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కత్తి శ్రీనివాస రెడ్డి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను డాక్టర్ పోలేబోయిన గంగాధర్, కస్తూరి నాగేశ్వరరావు, దుగ్గెబోయిన అంజయ్య కనకారావు మామిడి వెంకయ్య ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ పాల్గొన్నారు.

# పోలీసులు ప్రాథమిక విచారణ చేయవచ్చా..?

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి :** పార్లమెంట్ ద్వారా వచ్చిన మూడు కొత్త చట్టాలు అమల్లోకివచ్చి జూల్కె 1, 2025 నాటికి సంవత్సరం దాటింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహితని తీసుకొనివచ్చారు. ప్రథమ సమాచార నివేదికకుసంబంధించి ప్రధానమైన మార్పులని ఈ చట్టం ద్వారా తీసుకొని వచ్చారు. దర్యాప్తుకి అవసరమైన ఎన్నోమార్పులని కూడా ఈ చట్టంలో పొందుపరిచారు. ఈ మార్పులతో బాటు ఎఫ్ఐఆర్ నమోదుగురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కొన్ని ప్రధానమైనమార్పులని తీసుకొని వచ్చారు. జీరో ఎఫ్ఐఆర్ గురించి, ఈ–ఎఫ్ఐఆర్ గురించి ఈ క్రొత్త నిబంధనలో మార్పులని తీసుకొనివచ్చారు. జీరో ఎఫ్ఐఆర్ అన్న భావన గతంలోకూడా ఉంది. అయితే ఇప్పుడు దాన్ని ప్రత్యేకంగా కొత్తనిబంధనలో పొందుపరిచారు.

నేరం జరిగిన ప్రాంతంతో (అధికార పరిధి)

సంబంధంలేకుండా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ విడుదల చేసి సంబంధిత పోలీసు స్టేషన్కిసంబంధించి పత్రాలను పంపించాల్సి ఉంటుంది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి తిరిగి తన పోలీసుస్టేషన్లో ఎఫ్ఐఆర్ని నమోదుచేసి దర్యాప్తు చేయాల్సిఉంటుంది. తన అధికార పరిధితో సంబంధం లేకుండా ముందుగా వచ్చిన కాగ్నిజబుల్ సమాచారాన్ని నమోదుచేయడం అనేది పోలీసు అధికారుల విధి. ఈ జీరోఎఫ్ఐఆర్ వల్ల కొన్ని ప్రాక్టికల్ ఇబ్బందు లు ఉన్నప్పటికీ ఇది బాధితులకి ఉపయోగ పడుతుందనడంలో ఎలాంటిసందేహం లేదు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లో ఎఫ్ఐఆర్ గురించి సెక్షన్ 154లో చెప్పినారు. ఇప్పుడు బిఎన్ఎస్ఎస్లో సెక్షన్ 173లో చెప్పినారు. ఈ ఎఫ్ఐఆర్ గురించి, ప్రాథమిక విచారణ గురించి, ఈ నిబంధనలోచెప్పినప్పటికీ, ఇప్పుడు ప్రాథమిక విచారణ గురించితెలుసుకుందాం.

ప్రాథమిక విచారణ :

కాగ్నిజబుల్ నేర సమాచారం అందిన వెంటనే పోలీసుఅధికారి ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించాలి. ప్రాథమికంగా కాగ్నిజబుల్ సమాచారం ఉందని పోలీసు అధికారి భావించినప్పుడు ఎఫ్ఐఆర్ తప్పనిసరని లలితకుమారి వర్సెస్ ఉత్తర్ప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు నిర్ద్వందంగా చెప్పింది. కాగ్నిజబుల్ నేరంజరిగిందన్న విషయంలో సందేహం ఉన్నప్పుడు ప్రాథమిక విచారణ జరుపడానికి వీలున్న కేసులని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా చెప్పింది. ఆ నేరాలు –

- వైవాహిక వివాదాలు / కుటుంబ వివాదాలు
- వాణిజ్య నేరాలు
- వైద్యపరమైన నిర్లక్ష్యం కేసులు
- అవినీతి కేసులు
- క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించడంలో అసాధారణ మైనజాప్యం ఉన్నప్పుడు.
- పొరపాట్లు ఉన్న కేసులు.

ఇప్పుడు బిఎన్ఎస్ఎస్లో మార్పులు తీసుకొని వచ్చి ప్రాథమిక విచారణ జరుపడానికి కొన్ని కేసుల్లో చట్టం వెసులుబాటు కల్పించింది. సెక్షన్ 175 (3) అనేది బిఎన్ఎస్ఎస్. లో కొత్తగా ప్రవేశపెట్టబడిన నిబంధన. పోలీసు అధికారి ప్రాథమిక విచారణని నిర్వహించడానికి చట్టం చట్టబద్ధమైన గుర్తింపుని ఇచ్చింది. ఇది గతంలోసుప్రీంకోర్టు లలితాకుమారి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఈ నిబంధనని ఏవిధంగా సమన్వయం చేసుకోవచ్చోనన్న చర్చ న్యాయ వర్గాలలో జరుగుతుంది. ఈ ప్రాథమిక విచారణ ఎఫ్ఐఆర్ నమోదుచేసిన తరువాత చేయాలా, లేదా తర్వాత నిర్వహించాలా అన్న చర్చకి సమాధానాన్ని సుప్రీంకోర్టు ఇమ్రాన్ ప్రతాప్ కేసులో ఆసక్తికరమైన సమాధానాలను ఇచ్చింది.

175 (3) ప్రకారం ...

సెక్షన్ 175 లోని నిబంధనలకు భంగం కలిగించకుండా మూడు సంవత్సరాలు లేదా, అంతకు మించి ఏడుసంవత్సరాల కంటే తక్కువ కాలం శిక్ష విధించే అవకాశం ఉన్నకేసుల్లో ప్రాథమిక విచారణ చేయడానికి చట్టబద్ధమైన గుర్తింపును ఇచ్చింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్పోలీసు స్థాయి అధికారి కానీ, అంత కంటే పై అధికారి నుంచి ముందస్తు అనుమతితో ప్రాథమిక విచారణని జరుపవచ్చు. పధ్నాలుగురోజుల వ్యవధిలో ఈ ప్రాథమిక విచారణని పూర్తి చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రాథమిక కేసు ఉన్నప్పుడు దర్యాప్తు కొనసాగించవచ్చు. ఈ ప్రాథమిక విచారణ ఉద్దేశం ప్రాథమికంగా కేసు ఉందో లేదో నిర్ధారించడం కోసం చేయాల్సి ఉంటుంది.

సెక్షన్ 175 (3) బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 173 (1)కి విరుద్ధంగాఉందా?

సెక్షన్ 175 (3) లో ఉన్న వివరణని అదేవిధంగా స్వీకరిస్తే అది సెక్షన్ 173(1)కి విర్ధుంగా ఉన్నట్టు అన్పిస్తుంది. అదేవిధంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 154కి ఇది విరుద్ధంగా ఉంది. లలితకుమారి కేసులో సుప్రీంకోర్టు చెప్పిన వివరణకి కూడా ఇది విరుద్ధంగానే ఉంది. అయితే ఈ విషయంలో పార్లమెంట్ అధికారం ఎక్కువగా ఉంటుంది. కోర్టులు ఆమార్పులని కొట్టివేయనంత వరకు పార్లమెంట్ అధికారం ఎక్కువగా ఉంటుంది.

ఈ నిబంధనలో మూడు సంవత్సరాల నుంచి ఏడుసంవత్సరాల వరకు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల గురించి మాత్రమే ప్రస్తావించి ప్రాథమిక విచారణ గురించి చెప్పారు. మూడు సంవత్సరాల కన్నా తక్కువ శిక్ష విధించేకేసుల విషయం గురించి చట్టంలోని ఈ నిబంధన సైలెంట్గా ఉంది. అంటే ఆ కేసులలో ప్రాథమిక విచారణ అవసరంలేదా? కేసుని నమోదు చేయాల్సి ఉంటుందా?ఈ వైరుధ్యానికి కోర్టులు భాష్యం భవిష్యత్తులో చెప్పవచ్చు.

సెక్షన్ 173 (3) లోని పదాలని అదేవిధంగా తీసుకుంటే ఇది చట్టపరమైన సమస్యలకు దారితీస్తుంది. ఎందుకంటే దీని అర్థం సెక్షన్ 173 (1)లో ఉన్న నిబంధనకు విరుద్ధంగా ఉంది. అంతే కాదు లలితకుమారి కేసు వివరణకు విరుద్ధంగా ఉంది. ఈ రెండు నిబంధనలని అదేవిధంగా అర్థం చేసుకుంటే అవి పరస్పర వైరుధ్యంలో ఉన్నట్టు అన్పిస్తాయి. 173(1) ప్రకారం కాగ్నిజబుల్ నేర సమాచారం అందిన వెంటనే పోలీసు అధికారి విధిగా ఎఫ్ఐఆర్ని విడుదల చేసి కేసుని దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. 173 (3) ప్రకారం కాగ్నిజబుల్ నేర సమాచారం పోలీసు స్టేషన్ అధికారికి అందినప్పుడు అది 3 సంవత్సరాలకి పైబడి 7 సంవత్సరాల వరకి శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల్లో అయితే ఆ పోలీసు అధికారి ప్రాథమిక విచారణని చేయవచ్చు. ఇందుకు పై అధికారుల ముందస్తు అనుమతి అవసరం. ఆ పోలీసు అధికారి డిఎస్పీ స్థాయి కాని అంతకు మించి కానీ ఉండాలి. ఈ మేరకు 173 (3) అనేదిసెక్షన్ 173 (1)కి విరుద్ధంగా ఉన్నట్టు అన్పిస్తుంది. ఈ రెండిరటి మధ్య సఖ్యత ఉన్నట్టుగా అన్పించదు. అంతే కాదు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం లలితకుమారి కేసుకి పూర్తిగా విరుద్ధంగా ఉన్నట్టు అన్పిస్తుంది. ఆ తీర్పు ప్రకారం–పోలీసు అధికారికి అందిన సమాచారంలో కాగ్నిజబుల్ నేర సమాచారం వెల్లడికానప్పుడు మాత్రమే పోలీసు అధికారి దాన్ని నిర్ధారించు కోవడానికి ప్రాథమిక విచారణ చేపట్టవచ్చు. సేక్షన్ 173(3) లో అలాకాదు.

సెక్షన్ 173 (3) ప్రకారం...

ఈ నిబంధన ప్రకారం పోలీసు స్టేషన్ ఇంఛార్జి అధికారికిఅందిన సమాచారం కాగ్నిజబుల్ నేర సమాచారం అయినప్పటికీ దానికి 3 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల వరకు శిక్ష విధించే అవకాశం ఉన్నప్పుడు ప్రాథమిక విచారణని జరుపవచ్చు. ఇది పూర్తిగా లలితకుమారి కేసులోని భాష్యానికి విరుద్ధం. ఈ వైరుధ్యాల గురించి సుప్రీంకోర్టు ఏమి చెబుతుంది?



ఇమ్రాన్ ప్రతాప్ గది కేసులో...

ఇమ్రాన్ ప్రతాప్ గది కాంగ్రెస్ రాజ్య సభ సభ్యుడు. అతనిపై 2024లో ఓ క్రిమినల్ కేసుని పోలీసులు నమోదు చేశారు. ఓ సామూహిక వివాహ కార్యక్రమంలోని వీడియోని అతను తన ఇన్స్టాగ్రాంలో ప్రచురించారు. ఈవీడియో నేపథ్యంలో ఓ కవితని వినిపించారు.ఆ కవిత వివిధ వర్గాలని రెచ్చగొట్టే విధంగా ఉందని, ప్రజల మధ్య శతృభావం, ద్వేషాన్ని పెంచే విధంగా ఆ కవిత ఉందని భారతీయ న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల క్రింద అతనిపై కేసుని నమోదు చేశారు. ఈ కేసుని కొట్టివేయాలని అతను గుజరాత్ హైకోర్టులో కేసుని నమోదు చేశారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని కోర్టు పేర్కొంటూ కేసుని కొట్టివేసింది. దీనికి వ్యతిరేకంగా ప్రతాప్ గది సుప్రీంకోర్టులో అప్పీలుదాఖలు చేశారు. భారత రాజ్యాంగం అభయం ఇచ్చినప్రాథమిక హక్కులని కాపాడాల్సిన బాధ్యత కోర్టుల మీదఉందని సుప్రీంకోర్టు పేర్కొం టూ అతనిపై ఉన్న కేసుని కొట్టివేసింది. ఆ కవిత ప్రజల మధ్యన ద్వేషభావాన్ని కలిగించడం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడిరది. ఈకేసులోని ముఖ్య విషయం ప్రాథమిక విచారణ ఉందా.?

సెక్షన్ 173 (3) వల్ల ప్రాథమిక విచారణకు సంబంధించి ఏర్పడిన చట్టపరమైన సమస్యకు పరిష్కారాన్ని సుప్రీంకోర్టు ఈకేసులో ఇచ్చింది. 173 (3) అనేది సెక్షన్ 173 (1)కి మినహాయింపు అని సుప్రీంకోర్టు ఈ కేసులో ప్రకటించింది. 173 (3)లో పేర్కొన్న కేసులకి సంబంధించి పోలీసు అధికారి ప్రాథమిక విచారణని చేపట్టవచ్చని స్పష్టం చేసింది. పోలీసు అధికారికి అందిన సమాచా రం కాగ్నిజబుల్ సమాచారం అయినా పోలీసు అధికారి ప్రాథమిక విచారణని చేపట్టవచ్చని సుప్రీంకోర్టు ఈ కేసులో స్పష్టం చేసింది. ఈవిధంగా సెక్షన్ 173 (3) కి అదేవిధంగా సెక్షన్ 173 (1) కిమధ్య ఉన్న వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు పరిష్కరించింది. సెక్షన్154 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లో ఉన్న విషయాన్ని ఈ తీర్పుద్వారా ప్రక్కన పెట్టిందని చెప్పవచ్చు.

నేర సమాచారం రాగానే కేసు నమోదు చేయాలని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చెబుతుంది. 173 (3)లో పేర్కొన్న నేరాలకి సంబంధించి ప్రాథమిక విచారణ చేయడానికి ఈ సబ్ సెక్షన్ వెసులుబాటు కల్పిస్తుందని కూడా సుప్రీంకోర్టు ఇమ్రాన్ ప్రతాప్ గది కేసులో స్పష్టం చేసింది. ఇమ్రాన్ ప్రతాప్ గదికేసులో గుర్తించదగిన నేరమే జరగలేదని, అందుకని విచారణే అవసరం లేదని కూడా కోర్టు స్పష్టం చేసింది.

# అధికారం కోల్పోవడంతో మతి భ్రమించిన పుట్ట మధు

- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్.





**మంథని ప్రతినిధి, మన ప్రజావాణి సెప్టెంబర్ 18:**రామగిరి మండలం సెంటేనరి కాలనీ లో శ్రీపాద ఐ ఎన్ టి యూ సి భవనంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించబడింది.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ%ొ%గతంలో కమాన్పూర్ మండలంలో జరిగిన అంశానికి వస్తే, మంథని నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీధర్ బాబుని, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి ఈ రాష్ట్రాన్ని పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడి పనిచేస్తున్న శ్రీధర్ బాబుని, వారి సోదరుడు శ్రీను బాబుని, అలాగే శ్రీపాదరావుని అనుచితమైన పదజాలంతో, అసభ్యకరంగా మాట్లాడిన మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు పుట్ట మధు, నేను పెద్దపల్లి జిల్లాకు పెద్ద లీడర్ను అని మొన్నటిదాకా చెప్పుకుంటూ తిరిగాడు.నేను జిల్లా పరిషత్ ఛైర్మన్గా చేశాను,నేను జిల్లాకు పెద్ద లీడర్ను' అని చెప్పాడు. కమాన్పూర్ ప్రజలు ఓటు వేసి నిన్ను జెడ్పీటీసీగా గెలిపిస్తే,ఈ ప్రాంత ప్రజలకు అందు బాటులో ఉండి, ప్రజలతో మమేకమై పనిచేయాల్సింది పోయి, అధికారం పోగానే,పెద్ద లీడర్ అని చెప్పుకునే వాడు అధికారం పోయిన తర్వాత పిచ్చోడయ్యాడు.నేను చాలా సందర్భాలలో పుట్ట మధును హెచ్చరించాను.నువ్వు మాట్లాడే పదజాలం బాగాలేదు నాకు కూడా మాట్లాడడం వస్తుందని అనేకసార్లు హెచ్చరించారు. రాజకీయంగా వయసులో ఇద్దరం సమానమైనప్పటికీ,నువ్వు ఎంపీటీసీగా,మున్సిపల్ ఛైర్మన్గా,జెడ్పీటీసీగా, ఎంపీపీగా, శాసన సభ్యుడిగా, జెడ్పీ ఛైర్మన్గా ఎన్ని పదవులు అలంకరించినా,నీకు మాట్లాడే విధానం తెలియకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రజలందరూ కూడా వీడికి సిగ్గులేదా? ఇలా ఎందుకు మాట్లాడు తున్నాడు?' అని అంటున్నారు.నాకు కూడా అలా అనాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని,అనేకసార్లు హెచ్చరించాను మా నాయకుల గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడు.నువ్వు ఒకటి అంటే మేము రెండు అంటాం.నువ్వు అరై అంటే మేము రండా అని కూడా అనవచ్చు.కానీ మేము అలాంటి స్థాయికి దిగజారడం లేదు. “అరై” అని ఏదైతే సంబోధిస్తున్నావో,అది నీ విజ్ఞతకే వదిలేస్తున్నామని,హెచ్చరికలు చెయ్యడంలో విసిగిపోతు న్నాం. 'నువ్వు మాట్లాడే పద్ధతి మానుకో' అని చాలామంది చెప్పారు.పుట్ట మధు,నీకు మళ్లీ చెబుతున్నాను నీ పుట్ట బద్దలవుతుంది.పుట్టలో నుంచి చీమలు ఎలా వస్తాయో, నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు ఆ విధంగానే గుంపులుగా వస్తున్నారు.నీ పుట్ట బద్దలవకముందే నీ మాట తీరు మార్చుకుంటే మంచిదని హితవు పలికారు.ఇలాగే మాట్లాడుతుంటే, పుట్టలో నుంచి ఎలా బయటికి వచ్చారో,అలాగే మా నాయకులు,కార్యకర్తలందరూ కూడా బయటకు వస్తారని, ఒక రోజు అదే పుట్టలోకి పాము వచ్చి,పాము కాటేస్తే పరిస్థితి నీకు కూడా తెలుసు. కాబట్టి పుట్ట మధు ఖబర్దార్! మా శ్రీధర్ బాబు, శ్రీను బాబు, శ్రీపాదరావు ల గురించి అనుచితంగా మాట్లాడవద్దు. రాజకీయమే చేయాలనుకుంటే చేయి,కానీ దారి తప్పకండి. లేదంటే బాధ్యత మీదే ఉంటుందని,ఈ ప్రాంతంలో నువ్వు రాజకీయానికి అర్హుడివి కాదు.నిన్ను రెండు సార్లు ఓడించిన ప్రజలు రాబోయే రోజుల్లోనూ అదే చేస్తారని పేరాల మహేశ్వరరావు చెప్పారు.వార్డు మెంబర్ గెలవడానికి కూడా నీకు ప్రజలు అవకాశమే ఇవ్వరు.ప్రజలుగుర్తుంచుకోండి ఈ రాష్ట్రంలో నీకు పెద్ద పదవి వచ్చినప్పుడు గట్టువామనరావు దంపతుల హత్య సంఘటనలో వామనరావు పడిపోయి “పుట్ట మధు,పుట్ట మధు” అని ప్రాణాలు విడిచారు.ఆ వీడియోలు ఇప్పటికీ వైరల్ అవుతున్నాయి.ఆ కేసు నుండి నీ కుటుంబ సభ్యులు,నీ అల్లుడు,నీ పార్టీ మండలాధ్యక్షుడు జైలుకి వెళ్ళారు.నువ్వు ఆ రోజుల్లో అధికారంలో ఉన్నావు కాబట్టి తప్పించుకున్నావేమో గానీ, పాపం ఎప్పటికీ వదిలిపెట్టదు. ఇప్పుడు సీబీఐ నిన్ను వెంటపడుతోంది.జైలుకు రోజులు దగ్గర పడ్డాయి.దాంతో ఫ్రస్ట్రేషన్లో మా నాయకులపై అవాకులు చెవాకులు మాట్లాడుతున్నావు.కానీ మా నాయకులు,కార్యకర్తలు ఎప్పుడూ నీ కుటుంబం గురించి ఒక్క మాటా మాట్లాడలేదు.శ్రీపాదరావు గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు.ఆయన ఎమ్మెల్యేగా, స్పీకర్గా, అభివృద్ధి సాధించిన వ్యక్తి. ఆయన చరిత్ర ప్రజలకు తెలుసు. కానీ నీ కుటుంబం చేసిన దోపిడీలు కూడా ప్రజలకు తెలుసునని,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ విషయంలో కూడా నీ మాటలు తప్పుడు. ఎనిమిదేళ్లుగా నీకు ఆ విగ్రహం కనబడలేదా? ఇప్పుడు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నావు? గ్రామ ప్రజలు, దళిత సంఘాలు, కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి శాంతియుతంగా ఆ విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించుకున్నపుడు వారిని ఎందుకు విస్మరించావు?అంతేకాదు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నీ మాట తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. నువ్వు మాట్లాడే తీరు నీ పక్కన ఉన్నవారికే నచ్చడం లేదని,చివరగా మళ్లీ చెబుతున్నాను ప్రజలు, నాయకులు, దళిత సంఘాలు, బహుజన శ్రేణులు కలిసి శాంతియుత వాతావరణంలో నిర్ణయాలు తీసుకుంటే,వారిని విస్మరించి దూషించడం నీ దౌర్భాగ్యమని,ఆ రోజు గ్రామంలో మాట్లాడుకున్న తరువాత పోలీసులు కూడా శాంతియుత వాతావరణంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు.కానీ నువ్వు వారినీ అక్కసుతో తిప్పుతున్నావు.అధికారంలో ఉన్నప్పుడు నీ దిశలో నడిచారు. ఇప్పుడు నీ దిశలో నడవాలా? అది ఇక కలలో కూడా జరగదని,రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గంలో నీకు స్థానం లేదు.నీకు రోజులు దగ్గర పడ్డాయని ఆ పుట్టలోకి పాము వచ్చే రోజు దగ్గర పడ్డది.పుట్ట కూలిపోయే రోజు దగ్గర పడ్డది.ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నూకల రాములు అకాల మృతి



**ముదిగొండ సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి) :**ముదిగొండ మండలం పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నూకల రాములు ఆకస్మికంగా గుండెపోటుతో ఖమ్మం రూరల్ మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామ సమీపంలో మరణించడం జరిగింది. వీరి మృతికి ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల కమిటీ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. వీరి మృతదేహాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ,మండల , గ్రామకమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించడం జరిగింది.

# ఏజెన్సీ గిరిజన గ్రామాలలో దిసోం సంస్థ సభ్యులు పర్యటనలు





**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం (మన ప్రజావాణి) :** దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల సంక్షేమానికి, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దిసోం సంస్థ తరపున వచ్చిన బృందానికి తెలిపారు.గురువారం నాడు తన చాంబర్లో జార?ండ్ రాష్ట్రం దిసోమ్ సంస్థ నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది యువ విద్యార్థులు భద్రాచల ఐటిడిఏ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి పరిశీలనకు వచ్చి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ లు తన ఛాంబర్ లో కలిసి వారు పరిశీలన చేసిన ప్రదేశాల గురించి క్లుప్తంగా వివరించారు. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న గిరిజన సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలకు సబ్బులు, మిల్లెట్ బిస్కెట్స్, నాప్కిన్ వంటి వస్తు తయారీ యూనిట్లను, న్యూట్రి బాస్కెట్, చిక్కి యూనిట్, దాల్ మిల్, బ్రిక్స్ తయారీ, న్యూట్రి డ్రైమిక్స్, ఇప్పపువ్వు లడ్డు యూనిట్, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పైచదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పథకాల ద్వారా గిరిజనుల కొరకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా తీర్చి దిద్దు తున్నామని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యను పునాది నుండి బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్, కెరీర్ గైడెన్స్ ఇతర కార్యక్రమాల ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని, వైటిసి ద్వారా నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు పలు అంశాలలో స్వయం ఉపాధి శిక్షణ నుంచి ఉపాధి రంగాల వైపు ప్రోత్సహిస్తున్నామని, ఆదివాసుల సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నామని, గిరిజన సంస్కృతి రాబోయే తరానికి తెలిసే విధంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశామని, గిరిజనుల యొక్క గోత్రాలు స్వీకరించి ఇలవేల్పుల గ్రంధాన్ని రూపొందిస్తున్నామని, ఎక్కువ శాతం ఐటిడిఏ ద్వారా నిరుపేద గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడు తున్నామని అన్నారు. దిసోమ్ సంస్థ స్థాపకులు బిరేన్ భాటు మాట్లాడుతూ దిసోమ్ సంస్థ విద్యార్థులు 15 నెలలు దేశ పర్యటనలు చేస్తూ వివిధ ప్రాంతాల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకుంటారని, భద్రాచలం లోని ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం అద్భుతంగా తీర్చిదిద్దారని, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదివాసి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రం నుండి గిరిజ మావిలన్, అస్సాం రాష్ట్రం నుండి మిజింగ్ నర్జరి, మహారాష్ట్ర నుండి మునిర్, ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీను సోడే మరియు లెనిన్ సోడే, ఇండిజినెస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుండి పాయం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులైన యువతి యువకులకు బిటిపిఎస్ ద్వారా ఉపాధి కల్పన





**భద్రాద్రి జిల్లా బ్యూరో/భద్రాచలం (మన ప్రజావాణి):** భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా విడుదలయ్యే బూడిదను నిబంధనలను పరిశీలించి నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు తరలించే బాధ్యతలను బిటిపిఎస్ అధికారులు ఎక్కువ శాతం చేయూత అందించి వారి కుటుంబాలను పోషించుకొనే వెసులుబాటు కల్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం నాడు మణుగూరు లోని బీటీపీఎస్ అధికారులతో తన చాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కింద భూములు కోల్పోయిన గ్రామాలలోని గిరిజన యువతి యువకులకు, గిరిజన కుటుంబాలకు బిటిపిఎస్ ద్వారా విడుదలయ్యే బూడిదను తరలించుకొని జీవనోపాధి పెంపొందించుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. బిటిపిఎస్ కింద భూములు కోల్పోయిన గ్రామాలు దమ్మక్కపేట, సాంబయ్య గూడెం, సీతారాంపురం, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ఆరు సొసైటీలు ఉన్నాయని అన్నారు. దమ్మక పేట సొసైటీలో 31 మంది, సాంబయ్యగూడెం సొసైటీలో 38 మంది, సీతారాంపురం సొసైటీలో 33 మంది, పోతిరెడ్డిపల్లిలో మూడు సొసైటీలు కలిపి 253 మంది గిరిజన యువతి యువకులు సొసైటీల ద్వారా జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. అందుకు బిటిపిఎస్ అధికారులు బూడిద తరలించే బాధ్యత ఎక్కువ శాతం వీరికే అప్పగించాలని సూచించారు. అలాగే బిటిపిఎస్ లో గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు, ఆ గ్రామాలలోని కుటుంబాలకు ఇతర పనులు కల్పించే అవకాశంతో పాటు వీరికి అన్ని విధాల సహాయ సౌకర్యాలు అందే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బిటిపిఎస్ సిఈ బిచ్చన్న, డిఇ మురళీకృష్ణ, ఎస్ఇ శ్రీనివాస్, శివచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరును తాత్కాలికంగా వాయిదా వేసిన మావోయిస్టు పార్టీ

- **ఉద్దానములో ఆయుధాలు వదిలారు అనే వార్తపై ఇక్కడ చర్చ జరుగుతుంది.**











**పలాస ప్రజావాణి ప్రతినిధి :**మావోయిస్టు పార్టీ కు గతములో మంచి పట్టున్న ఉద్దాన ప్రాంతము లో ప్రస్తుతం మావోయిస్టులు ఆయుధాలు వదిలారు అనే విషయం ఇక్కడ చర్చ జరుగుతుంది.. మావోయిస్టులకు కేంద్రం నుంచి ఎదురవుతున్న నిర్బంధము అలాగే వరుస ఎదురు కాల్పులు వల్ల మావోయిస్టు పార్టీ నేతలు ఎక్కువగా నష్ట పోయారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ పలుమార్లు శాంతి చర్చలు జరపాలని కోరారు ..అలాగే పౌర ప్రజాస్వామ్యవాదులు మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని అనేకమార్లు డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం వలన మావోలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో కేంద్ర కమిటీ మావోయిస్టు పేరుతో స్వచ్ఛందంగా చర్చలకు వస్తున్నామని అలాగే స్వచ్ఛందంగా ఆయుధాలు వదిలేస్తున్నామని ప్రకటన చేశారు.. ఈ ప్రకటనపై ఉద్దాన ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి గట్టి అభిమానం ఉన్న వారంతా భిన్న చర్చలు జరుగుతున్నాయని పలువురు మావోయిస్టు అభిమానులు వాపోతున్నారు. నిజానికి మావోయిస్టులు ఆయుధాలు వదిలేస్తున్నామని ప్రకటన చేశారు కానీ అది కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ పై నిషేధాన్ని తొలగించమని మావోయిస్టు పార్టీ ఇంతవరకు కోరలేదు.ప్రస్తుతం మావోయిస్టు పార్టీ స్వచ్ఛందంగా ఆయుధాలు విడిచి పెడతామని ప్రకటించడంపై ఉద్దానంలో చర్చ జరుగుతుంది. ఇక్కడ మావోయిస్టు పార్టీ (గతములో పీపుల్స్ వార్ పార్టీ) ఆధ్వర్యంలో ఉద్దానము లోని వజ్రపు కొత్తూరు మండలం లోని బరువురములో అమరుల వీరులకు గుర్తు గా స్తూపాన్ని నిర్మాణం చేశారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కు చెందినదని ఇక్కడ చర్చ నడుస్తుంది.. అంతే కాకుండా పలాస మండలము బొడ్డపాడు లోని అమరవీరుల స్థూపం నిర్మాణము ఇక్కడ ఉంది .. అంతే కాకుండా వజ్రపు కొత్తూరు మండలం మర్రిపాడు గ్రామంలో అమరవీరులకు కోసం పూర్తిగా నిర్మించిన స్థూపం ఉంది. విప్లవ నేపథ్యంలో నేపథ్యంలో మావోయిస్టులో ఆయుధాలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నామన్న సమాచారంతో ఉద్దానం లో సెట్ జరుగుతుంది.. దేనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని, ఇందుకోసం తాత్కాలికంగా ఆయుధాలను పక్కనబెడతామని పేర్కొంటూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తరపున అభయ్ పేరుతో మీడియాకు ఒక లేఖ ఉడుకులైంది.మావోయిస్టు పార్టీ వైఖరిని మార్చుకుందని, మారిన వైఖరిని ఈ పత్రికా ప్రకటన ద్వారా భారత ప్రధాన మంత్రి, హోం మంత్రి, మావోయిస్టు ఉద్యమంతో ప్రభావితమైన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోం మంత్రులు, పాలక, ప్రతిపక్ష పార్టీలన్నింటిలో శాంతి చర్చలకు అనుకూలంగా ఉన్న నాయకులు, శాంతి చర్చల కమిటీ సభ్యులు, జర్నలిస్టుల ముందుంచుతున్నామని మావోయిస్టు పార్టీ ఈ ప్రకటనలో తెలిపింది.ఏది ఏమైనా సాయుధ పోరాటంలో ఆయుధాలను తాత్కాలికంగా నిలిపివేస్తామని ప్రకటన రావడం వెనక నడుస్తుంది..గతమూలో జరిగినా శ్రీకాకుళం నక్సల్ బరి ఉద్యమంలోసాయుధ పోరాటాన్ని తాత్కాలింగ నిలిపివేసినట్టు ఆనాటి నక్సల్ బరి ఉద్యమ నేతలు ప్రకటించలేదని ఆనాటి ఉద్యమకారులు తెలిపారు..ఏది ఏమైనా సుదీర్ఘ సాయుధ పోరాటం లక్ష్యం కలిగిన మావోయిస్టు పార్టీ ఆయుధాలు స్వచ్ఛందంగా విడిచిపెట్టడంపై ఉద్దానం లో చర్చ నడుస్తుందని ఇక్కడ మావోయిస్టు అభిమానులు వాపోతున్నారు..

# ఆది కర్మయోగి సేవా కేంద్రం కంట్రోల్ రూమ్ ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్





**ప్రజావాణి ప్రతినిధి రంపచోడవరం, సెప్టెంబర్ 18:**రంపచోడవరం ఆది కర్మయోగి సేవా కేంద్రాలలో వివిధ గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొనే విధంగా కేంద్ర ప్రభుత్వం సేవ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్ పేర్కొన్నారు. గురువారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఆది కర్మయోగి సేవా కేంద్రాన్ని, కంట్రోల్ రూమ్ను ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భం గా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసినటు వంటి ఆది కర్మయోగి ప్రోగ్రాం ద్వారా వివిధ గ్రామాల లోని వివిధ రకాలైన సమస్యలు అదేవిధంగా వివిధ గ్రామాలకు సంబంధించిన మౌలిక ఏర్పాటుకు ఈ ఆది కర్మయోగి సేవా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ ప్రాంతం లో ఎంపిక చేసిన 204 ఆది కర్మయోగి సేవా కేంద్రాలలో సమస్యలు ఐటీడీఏలో ఏర్పాటు చేసినటువంటి ఆది కర్మయోగి సేవ కేంద్రం ద్వారా ఎప్పటికప్పుడు మోనిటరింగ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాస్థాయి, మండలస్థాయి, సచివాలయాల స్థాయి ద్వారా గ్రామాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్లు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసే విధంగా ఆన్లైన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, ఐటీడీఏ మేనేజర్ బి. రాజు, లీగల్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ స్వామి, కార్యాలయ సిబ్బంది రమణి, వేదవతి, జి ఆనంద్, డి రాజు, సత్యవతి, నాగభూషణం, కే సోమిరెడ్డి, నరసింహారావు, సాయి శిరీష ,వెంకటరమణ పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

- **ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్**



**ప్రజావాణి ప్రతినిధి దేవిపట్నం సెప్టెంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గురువారం దేవి పట్నం మండలం పెద్ద బీంపల్లి 1,2 అదేవిధంగా కంబలంపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ , రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్పర్సన్ ఎస్.బొజ్జి రెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, పర్యటించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు ల్యాండ్ టు ల్యాండ్, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని,అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు పొందిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, కొన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన గృహాలు సకాలంలో పూర్తి చేయాలని, ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పూర్తిస్థాయిలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అదేవిధంగా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వచ్చిన సమస్యల దరఖాస్తు అన్నిటిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిబంధనల ప్రకారం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు ఇంద్రజిత్ కుమార్, విజయభారతి సాయి ఇరువురు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కరక సత్యనారాయణ, ఎంపీడీవో సాల్మన్ రాజ్, డిప్యూటీ తహసిల్దార్ త్రిమూర్తులు ఆర్ అండ్ ఆర్ అధికారులు ఆర్ అండ్ ఆర్ కాలనీలా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా జ్ఞాపకశక్తి ఔషధం పంపిణీ






**రాయికల్:సెప్టెంబర్ 18 (ప్రజావాణి):**జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో గురువారం పుష్యమి నక్షత్రం సందర్భంగా ఉదయం 9 గంటల నుండి విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంపొందించే ఔషధాన్ని సుమారు 30 మంది విద్యార్థులకు ఉచితంగా వితరణ చేశారు.అనంతరం పుష్యమి నక్షత్రం సందర్భంగా గోమాత పూజ కార్యకమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్టు రాజన్న,వొడ్నాల శ్రీనివాస్,శ్రీధర్,సరోజన, లత,సునీత,శ్రీలత,సరిత, ప్రసన్న,వాణి,చంద్రశేఖర్, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**షాబాద్ //సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని గుబ్బగుంట గ్రామంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. షాబాద్ సిఐ కాంతారెడ్డి తిరుపతి వివరాలు ప్రకారం... ఉపకుంట గ్రామానికి చెందిన బుడంల చంద్రయ్య వైఎస్ 60 సంవత్సరాలు ఉదయం గురై మృతి చెందాడు. ఈ సంఘటన చూసిన అతని కుమారుడు రాజు తల్లికి సమాచారం అందించడంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారాని తెలిపారు. పై ఫిర్యాదు స్వీకరించి తగు చర్యలు తీసుకోవాలని అతని భార్య కోరారు.

# విజయవంతమైన స్వస్త్ నారి సశక్తి పరివార్ శిబిరం







**కోరుట్ల,సెప్టెంబర్ 18(ప్రజా వాణి)** కోరుట్ల అల్లమయ్య గుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన స్వస్థ నారి సశక్తు పరివార్ అభియాన్ శిబిరం విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ శిల్ప గైనకాలజిస్ట్ డాక్టర్ స్వాతి లక్ష్మన్ పాల్గొన్నారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని 124 మంది సద్వినియోగం చేసుకున్నారనీ తెలిపారు. ఇందులో 15 సంవత్సరాల లోపు అమ్మాయిలు,గర్భిణీ స్త్రీలు అసంక్రమిత వ్యాధుల సంబంధించిన మహిళలు ఉన్నారని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ అర్చన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం పైనే కుటుంబం ఆధారపడి ఉంటుందని, ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబాన్ని నిర్మిస్తుందని,తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని,వంటశాలలో మహిళలు ఉప్పును, పంచదారను,నూనెల వాడకాన్ని10 శాతం తగ్గించి కుటుంబ ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ఆహారపు అలవాట్లు,ఆహారం ప్రాముఖ్యత అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు . ప్రత్యేక వైద్య శిబిరాలలో నిపుణులైన వైద్యుల సేవలు వినియోగించుకొని వ్యాధులను ప్రారంభ దశలో కనుక్కోవడం,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చెప్తారు, మహిళా ఆరోగ్యం ప్రాముఖ్యత గూర్చి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆహార ప్రాముఖ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిల్పా,వైద్యాధికారులు డాక్టర్ స్వాతి లక్ష్మణ్,హెల్త్ ఎడ్యుకేటర్,తులసి రమణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ మజీద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు సాధారణం - ప్రతిభ అసాధారణం క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

● రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్




**భీమదేవరపల్లి మండల ప్రతినిధి //మన ప్రజావాణి సెప్టెంబర్ 18:** భీమదేవరపల్లి మండలంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలకు ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – క్రీడల్లో గెలుపు–ఓటములు సహజం. క్రీడలు శారీరకంగా, మానసికంగా దోహదం చేస్తాయి. ఆటలో మాత్రమే కాకుండా జీవితంలో కూడా సత్తా చాటాలి. అని క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన బోతున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకత ఏమిటంటే – మండల స్థాయి క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులలో కొత్త ఉత్సాహం నింపడానికి స్వయంగా బహుమతులు తీసుకువచ్చి, విజేతలకు వెంకటనారాయణ గౌడ్ బహుమతులు అందజేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత , ముల్కనూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రాజు , భీమదేవరపల్లి ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ ప్రదీప్ కుమార్, వివిధ గ్రామాల పీడీలు, పీఈటిలు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

# అంగన్ వాడి సెంటర్లలో పోషణ మహోత్సవాలు..



**నస్రుల్లాబాద్ సెప్టెంబర్ 18( మన ప్రజావాణి )** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారము అంగన్వాడి వన్ అంగన్వాడి 2 సెంటర్లలో పోషణ మహోత్సవం కార్యక్రమంలో సెంటర్లలో ఘనంగా జరుపుకున్నారు. గర్భిణి బాలింతలకు పోషకాహర అవగాహన సదస్సు నిర్వహించారు కిషోర్ బాలింతలకు హెచ్ పి టెస్ట్ నిర్వహించారు. ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ సి డి పి ఓ సౌభాగ్య, మాట్లాడుతూ విటమిన్సులు ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, బెల్లం, చేపలు, మటన్ చిరుధాన్యాలు, తీసుకోవాలని అన్నారు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెరుగుదల కొంచెం పడితే జరిగే అనర్ధాలు త్రీవ లోన పోషణకు సంబంధించి వివరాలను, గారి బిల్లులు బాలింతలకు మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సి డి పి ఓ సౌభాగ్య, బీర్కూర్ పీహెచ్డీ డాక్టర్ ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్ గౌరమ్మ, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నలమాద పురుషోత్తమ్ రెడ్డి గారి ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న మండల నాయకులు



**చిలుకూరు సెప్టెంబర్18మన ప్రజావాణి:** చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, మహాకూటమి నాయకులు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని జెఆర్ సి కన్వెన్షన్ లో రాష్ట్ర నీటిపారుదల %ు% పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తండ్రి స్వర్గీయ నలమాద పురుషోత్తమ్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించిన తదనంతరం సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ జడ్పీటిసి గన్నా చంద్రశేఖర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేమూరి నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి జానకి కృష్ణారావు, వేమూరి సురేష్,వెమూరి. బ్రహ్మయ్య,యడ్లపల్లి వెంకటేశ్వర్లు, బడేటి వెంకయ్య, కూటమి యూత్ అధ్యక్షులు తాడేపల్లి లింగయ్య,అమరగాని. నరసింహారావు,వెమూరి.వెఃకటేష్,నరేందర్ హాజరైనారు.

# స్వచ్ఛతా హి సేవ - 2025 కార్యక్రమం

● జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛతా హి సేవ - 2025 పోస్టర్ లాంచ్




**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ కార్యక్రమం గురువారంరోజు నుంచి 18 సెప్టెంబర్ 2. అక్టోబర్ వరకు ప్రతిరోజు స్వచ్ఛత పైన కార్యక్రమాలు జరుగుతాయని, ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని చెప్పడం జరిగింది. "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమాలను ఈ సంవత్సరం స్వఛ్ఛోత్సవ్ "పేరున ఈ కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా అమలుచేయనున్నారు. స్వచ్ఛతా హి సేవ –2025 లొ భాగంగా ప్రతి గ్రామములో చేపట్టవలసిన కార్యక్రమాలు:

1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల (సిటియు అనగా గ్రామములో పెద్ద మొత్తంలో పేరుక పోయిన వ్యర్థాల స్థలాలు గుర్తించి వాటిని ప్రజలందరి సహకారంతో శుభ్రం చేయించి అందంగా, ఉపయోగకరంగా చేయించాలి)
2. ప్రజా స్థలాల్లో పారిశుధ్య కార్యకలాపాలు నిర్వహించాలి. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, హెల్త్ సెంటర్స్, పర్యటక ప్రదేశాలు, ప్రార్థన మరియు ఇతర ప్రజా స్థలాలు).
3. సఫాయిమిత్ర సురక్ష శిబిరాలు స్వచ్ఛ శ్రామికుల ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి PPE కిట్స్, ఇతర రక్షణ సామగ్రి పంపిణీ చేయాలి. ప్రభుత్వ పథకాల లింకేజ్ అందజేయాలి (ఉదా: పిఎంఏవై, సౌభాగ్య, పిఎం జెవివై).
4. స్వచ్ఛ హరిత పండుగలు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ద్వార పర్యావరణ హితమైన వేడుకల నిర్వహణ నదీ తీర శుభ్రత కార్యక్రమాలు స్వచ్ఛతాకీ రంగోలి రూపొందించాలి స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు
స్టీల్ బ్యాంకు, ఇతర ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన
స్వచ్ఛ శ్రామికుల సన్మానం.
5. స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమాలు:
ఓడిఎఫ్ ప్లస్ మోడల్ స్వచ్ఛ సుజల గ్రామంగా గ్రామా సభల ఆమోదం
గృహాలకు వెళ్లి స్వచ్ఛతపై అవగాహన
స్వచ్ఛత ర్యాలీలు, సైకిల్ యాత్ర
స్వచ్ఛత ప్రమాణము

విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాస రచన, నాటక, ఇతర పోటీల నిర్వహణ 'ఒక రోజు, ఒక గంట, ఒకటి గా శ్రమదానం'– 25 సెప్టెంబర్ 2025 సమయం ఉదయం 8.00 గంటలకు. దేశవ్యాప్త శ్రమదానం కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించాలి. 2 అక్టోబర్ న స్వచ్ఛ భారత్ దినోత్సవం, గ్రామ సభ నిర్వహించాలి. "స్వచ్ఛ హి సేవ" లో రూపొందించిన ఈ కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీల యందు గ్రామ పంచాయతీ సిబ్బంది, యువత, ఎస్.హెచ్.జి మహిళలు, విద్యార్థుల భాగస్వామ్యంతో ది:18.09.2025 నుండి ది:02.10.2025 వరకు నిర్వహించిన కార్యక్రమాల రోజు వారి నివేదికలు, ఫోటోలు ప్రతిరోజు సా 5.00 లోగా ఆన్లైన్ పోర్టల్ లొ నమోదు చెయ్యవలసినదిగా అదేశించనైనది.

# బొగ్గు గనుల మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులతో సమావేశం

● సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. వెంకన్న జాదవ్



**తెలంగాణ రాష్ట్ర బ్యూరో/మన ప్రజావాణి:** సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(సీఎం) సివిఓ బి. వెంకన్న జాదవ్, గురువారంరోజు ఢిల్లీలోని బొగ్గు గనుల మంత్రిత్వశాఖలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బొగ్గు గనుల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝా, జాయింట్ సెక్రటరీ సంజీవ్ కుమార్ కాస్సి, డైరెక్టర్ అజితేశ్ కుమార్, డైరెక్టర్ మార్పల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ప్రధానంగా రాబోయే అక్టోబర్ 2025లో జరగబోయే బొగ్గు బ్లాక్ ఈ–ఆక్షన్ ప్రక్రియపై సింగరేణి సంస్థ తరఫున తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాక్‌లను ఈ–ఆక్షన్ జాబితాలో చేర్చాలని ఇప్పటికే చేసిన విజ్ఞప్తిని ఈ సమావేశంలో మళ్లీ ప్రస్తావించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన బొగ్గు బ్లాక్‌లు ఈ–ఆక్షన్ జాబితాలో చేర్చబడితే, సింగరేణి సంస్థకు మాత్రమే కాకుండా రాష్ట్రానికి, అలాగే దేశానికి కూడా పెద్ద ప్రయోజనం చేకూరుతుందని సమావేశంలో పేర్కొనరు, ఈ బ్లాక్‌లు అభివృద్ధి చెందడం ద్వారా బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరగడమే కాకుండా, రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు నిత్యం కావలసిన బొగ్గు సరఫరా నిరంతరంగా అందుతుంది. అదనంగా కొత్త పెట్టుబడులకు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు దారితీస్తుంది. సింగరేణి సంస్థ తరఫున మాట్లాడిన బి. వెంకన్న జాదవ్ గారు, తెలంగాణ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అక్కడి బొగ్గు బ్లాక్‌లను తక్షణమే ఈ–ఆక్షన్‌లో చేర్చాలని అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ బ్లాక్‌లు జాబితాలోకి వస్తే, సింగరేణి సంస్థ ప్రగతికి కొత్త దిశ లభించడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి కూడా ఇది ఒక గొప్ప మైలురాయి అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశంలో ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం పై ప్రస్తావించాలి

● ప్రభుత్వం జీవో నెంబర్ 3 గురించి ఇచ్చిన హామీ గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తేకుంటే ఆదివాసి ఎమ్మెల్యే డౌన్ డౌన్ ఉద్యమం మొదలుపెడతాం!

● ఆదివాసి ఎమ్మెల్యేలను హెచ్చరించిన ఆదివాసి సంక్షేమ పరిషత్




**ప్రజావాణి ప్రతినిధి గంగవరం సెప్టెంబర్ 18 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం గురువారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశం గంగవరం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు మొదలైన సందర్భంగా ఆదివాసి ఎమ్మెల్యేలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ త్రీ స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి 100% ఉద్యోగ నియామకాలు ఏజెన్సీలో స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకొనుటకు తక్షణ కర్తవ్యం ప్రణాళిక మొదలుపెట్టాలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అలాగే 2025 మెగా డీఎస్సీలో సెలెక్ట్ అయిన నాన్ ట్రైబల్ ఉపాధ్యాయులను ఏజెన్సీ పాఠశాలల్లో నియమించకుండా ఉండాలని ఆ దిశగా ముఖ్యమంత్రి ని, విద్యాశాఖ మంత్రికి ఎమ్మెల్యే లందరూ తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇన్ని రోజులు కల్లిబొల్లి మాటలు చెప్పుకుంటూ ఆదివాసి నిరుద్యోగులను ఆదివాసి ప్రజానీకాన్ని మోసం చేస్తూ వచ్చారని ఇకపై ఆదివాసీ ఎమ్మెల్యేల మాటలు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మాటలు, ముఖ్యమంత్రి మాటలు ఆదివాసులు ఎవరు నమ్మే పరిస్థితులు లేరని ఆ స్థాయికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం దిగజారిపోయిందని ఆయన మండిపడ్డారు. రెండు నెలల్లో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైనప్పుడు, అదే సమయంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి ఆదివాసులకు ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీ తీర్మానం చేసి ప్రత్యేక ఉద్యోగ నియమక చట్టానికి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఇక ఆదివాసి ఎమ్మెల్యేలు మాత్రం రాజ్యాంగ రిజర్వేషన్ తోటి ఎమ్మెల్యేగా గెలుపొంది దర్జాగా వారి సకల సౌభాగ్యాలు చూసుకుంటున్నారని కానీ ఆదివాసి నిరుద్యోగులు ఆదివాసి ప్రజానీకం ఏమైపోతున్న వాళ్లకి పట్టటం లేదని కేవలం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సాధారణ సంక్షేమ పథకాలను ఏజెన్సీలో ఇన్ని రోజులు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటూ వచ్చారని ఇకపై మీ ఆటలు సాగవని ఆయన హెచ్చరించారు. సంక్షేమ పథకంతో ఆదివాసీల అభివృద్ధి సాధ్యం కాదని విద్యా ఉద్యోగ ఉపాధి వంటి రంగాలలో ఆదివాసులు రాణిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆదివాసి ప్రజాప్రతినిధులపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం పై ఆదివాసులకు నమ్మకం పోయిందని ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ఆదివాసులకే కేటాయిస్తామని నమ్మబలికిన ప్రస్తుత ముఖ్యమంత్రి 2025 డిఎస్సీ లో ఏజెన్సీ పాఠశాలల్లోని ఖాళీలను ఎందుకు జనరల్ డిఎస్సి లో కలిపారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ ఆదివాసి ఎమ్మెల్యేలకు కనువిప్పు కలగాలంటే ఆదివాసి నిరుద్యోగులు ప్రజానీకం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మొదలు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పోరాటంతోనే ఏదైనా సాధించగలమని, నిరుద్యోగులు ఆదివాసి ప్రజలు బయటకు వచ్చి ఉద్యమించకపోతే ఉన్న చట్టాలు కూడా పోతాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీత ప్రసాద్, చోడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గట్లనర్సింగాపూర్ గ్రామంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పి ఆర్ ఏ) కార్యక్రమం






**భీమదేవరపల్లి మండల ప్రతినిధి //మన ప్రజావాణి సెప్టెంబర్ 18:** భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఎస్.ఆర్. యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ గ్రామీణ అవగాహన అనుభవాత్మక కార్యక్రమంలో భాగంగా గత మూడు నెలలుగా గ్రామంలోనే నివసిస్తున్నారు. గ్రామీణ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసే క్రమంలో, గురువారం నాడు వారు పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పి ఆర్ ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని వనరులు, భౌగోళిక పరిస్థితులు, వ్యవసాయ స్థితిగతులు, సామాజిక అంశాలు, పశుసంవర్ధక రంగం, గ్రామ సమస్యలు మొదలైన అంశాలను విద్యార్థులు సమగ్రంగా సేకరించి చిత్రపటాల రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన చిత్రపటాలు వనరుల పటం, గ్రామ భౌగోళిక స్థితిగతులు, గ్రామ సమస్యల చెట్టు, గ్రామ పంటల శాతం పై చార్ట్, మట్టి నిర్మాణాల పై చార్ట్ ,గ్రామ జనాభా గ్రాఫ్ రైతుల భూస్వామ్య పరిమాణం పిరమిడ్ ప్రాధానంగా రూపొందించారు. వ్యవసాయ కళాశాల డీన్ భూపాల్ రాజు మాట్లాడుతూ ఈ పి ఆర్ ఏ కార్యక్రమం ద్వారా గ్రామ వనరులు, పంటలు, పశుసంవర్ధక స్థితి, జనాభా గణాంకాలు, రైతుల భూస్వామ్య పరిమాణం వంటి అంశాలు స్పష్టంగా బయట పడ్డాయి. గ్రామ సమస్యలను అర్థం చేసుకొని, అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందించుకోవడానికి పి.ఆర్.ఎ ఒక కీలకమైన సాధనమని అధికారులు, అధ్యాపకులు పేర్కొన్నారు. ఆర్ ఏ డబ్ల్యు పి ఇంచార్జి డాక్టర్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ మా ఫోర్త్ ఇయర్ విద్యార్థులు ఆర్ ఏ డబ్ల్యు ఈ పి అనే ప్రోగ్రామ్‌లో భాగంగా గత మూడు నెలలుగా గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఉండి రైతులతో అనుసంధానంతో నేర్చుకుంటూ, నేర్పిస్తూ, విశ్లేషణ పద్ధతుల గురించి అవగాహన కలిపారు. అదే ప్రోగ్రామ్‌లో భాగంగా ఈరోజు పి ఆర్ ఏ నిర్వహించి,మాప్స్, చార్ట్స్ రూపంలో గణాంకా లను ప్రదర్శించారు. వాటి ద్వారా గ్రామస్తులు, రైతులు ఒక అవ గాహన పొందగలుగుతారు. ఆ అవగాహన ఆధారంగా భవిష్య త్తులో మార్పులు అవలంబించవచ్చు. ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు, రైతులు మా విద్యార్థులకు ఇచ్చిన ప్రోత్సాహం ఎంతో ఉపయోగకరంగా ఉందని అనిపించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డా. జి. భూపాల్ రాజ్, రేవ్ కోఆర్డి నేటర్ జి. శ్రీకర్ రెడ్డి, అగ్రోనమీ ప్రొఫెసర్ శ్రవ్య, గ్రామ సమన్వ యకర్త కార్తీక్ హెచ్‌పి పాల్గొన్నారు. రైతులు కూడా ఈ కార్యక్రమం ద్వారా తమ గ్రామ పరిస్థితులను గ్రాఫికల్ రూపంలో చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు: బి.శివాని, చి.నవ్య చైతన్య, డి.సౌజన్య, ఐ.నందిని, కె.సుదాంజలి, ఎస్.సంజనా, పూజ వుసకొయిల.

# ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో చదవాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

● పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలతో పాటు గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి //మన ప్రజావాణి సెప్టెంబర్ 18:** ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం కోసం పట్టుదలతో చదివి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో తరగతి గదులు, కిచెన్, డార్మెట్రి, పరిసరాల ను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థినులను పాఠ్యాంశాలకు సంబంధించి తరగతి గదిలోని బోర్డు పై రాయించారు. విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులచేత పాఠ్యాంశాలను చదివించారు. ఆయా తరగతుల విద్యార్థినులతో మీ జీవిత లక్ష్యం ఏంటి, ఏం సాధించాలని అనుకుంటున్నారని అడగగా డాక్టర్, ఇంజినీర్స్ అవుతామని సమాధానమిచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంచుకున్న లక్ష్య సాధనకు మరింత కష్టపడాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామన్నారు. విద్యార్థినుల అభ్యసన, పఠన సామర్థ్యం తక్కువగా ఉందని, అభ్యసన సామర్థ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరకాలలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ,తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, ప్రిన్సిపల్ ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

● తిప్పాపూర్ బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు 200 మంది యువకులతో బైక్ ర్యాలీ




**మన ప్రజావాణి//వేములవాడ, సెప్టెంబర్ -18:** రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో సుమారు 200 మంది యువకులతో కలిసి తిప్పాపూర్ బస్టాండ్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ అధ్యక్షతన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై తమ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యున్నతమైనటువంటి పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని శాశించే స్థాయికి ఆది శ్రీనివాస్ ఎదగాలని ఆయన కోరుకున్నారు. యూత్ కాంగ్రెస్ కు నియోజకవర్గంలో ఎల్లవేళలా సహకరిస్తూ అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తన జన్మదిన వేడుకలను అంబరాన్నంటేల నిర్వహించిన న్యాత నవీన్ ను ఆది శ్రీనివాస్ అభినందించారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించి విజయవంతం చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ నేతలకు న్యాత నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

manaprajavaani.net
మన ప్రజావాణి
Follow us on :
సమగ్ర తెలుగు దిన పత్రిక
శుక్రవారం , సెప్టెంబర్ 19 , 2025



# యూఏఈపై పాక్ ఘన విజయం

## •గ్రూపు-ఏ నుంచి సూపర్-4కి చేరిన రెండో జట్టు



ఆసియా కప్ సూపర్-4లోకి పాకిస్తాన్ దూసుకెళ్లింది. బుధవారం ఆతిథ్య యూఏఈతో జరిగిన మ్యాచ్ లో 41 పరుగులతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ను బాయ్ కాట్ చేస్తామంటూ పలు హెచ్చరికల మధ్య కాస్త లేట్ గా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్.. షరమాములుగానే బ్యాటింగ్ వైఫల్యం కనిపించింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఫఖార్ జమాన్ సూపర్బ్ ఫిఫ్టీ (36 బంతుల్లో 50, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో జునైద్ సిద్ధిఖీ నాలుగు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ను వణికించాడు. అనంతరం ఛేజింగ్ లో 17.4 ఓవర్లలోనే 105 పరుగులకు యూఏఈ ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ చోప్రా (35) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో షాషిన్ షా అఫ్రిదీ, హరీస్ రౌఫ్, అబ్రార్ అహ్మద్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో గ్రూపులో రెండేసి విజయాలతో భారత్ తోపాటు పాక్ కూడా సూపర్-4కు చేరుకుంది. ఒమన్ ఇప్పటికే నాకౌట్ అవగా, తాజాగా యూఏఈ కూడా ఇంటిముఖం పట్టింది. దీంతో గ్రూప్-ఏ నుంచి సూపర్-4కి చేరే జట్లు ఖరరవగా, గురువారం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్ తో గ్రూప్-బిలో సూపర్-4కు చేరే జట్లపై స్పష్టత వస్తుంది. బౌలింగ్ కు అనుకూలమైన పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన పాక్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. టోర్నీలో వరుసగా మూడో మ్యాచ్ లోనూ ఓపెనర్ సయూమ్ అయూబ్ డకౌటయ్యాడు. మరో ఓపెనర్ షాహిబ్ జాదా ఫర్హాన్ (5) కూడా తర్వగా పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ఫఖార్, కెప్టెన్ సల్మాన్ ఆఘా (20) తో కలిసి ఇన్నింగ్స్ ను నిర్మించాడు. దూకుడుగా ఆడిన జమాన్.. 35 బంతుల్లోనే ఫిఫ్టీ చేశాడు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక పాక్ ఇన్నింగ్స్ గతి తప్పింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి, కష్టాల్లో పడింది. చివర్లో మమ్మద్ హరీస్ (18), షాహిన్ అఫ్రిది (29 నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో పాక్ సవాలు విసరగలిగే స్కోరును సాధించింది. మిగతా బౌలర్లలో సమర్జిత్ సింగ్ మూడు వికెట్లు తీశాడు. పాక్ పై ఇప్పటికే రెండు విజయాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న యూఏఈ.. ఛేజింగ్ ను ఆత్మ విశ్వాసంతో ప్రారంభించింది. ఓపెనర్లు అలీషన్ షర్ఫు (12), కెప్టెన్ మహ్మద్ వసీమ్ (14) మంచి ఆరంభాన్నే ఇచ్చారు. వీరిద్దరూ ఔటయ్యాక, చోప్రాతోపాటు ధ్రువ్ పరాశర్ (20) కాస్త పోరాడారు. అయితే కీలక సమయాల్లో పాక్ బౌలర్లు వికెట్లు తీయడంతో టార్గెట్ కు చాలా దూరంలోనే యూఏఈ ఆగిపోయింది. దీంతో టోర్నీలో రెండో విజయంతో తర్వాత దశకు పాక్ అర్హత సాధించింది.

# ఐసీసీ నెం.1 బౌలర్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి



భారత ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తానం ఆసక్తికరంగా సాగింది. నాలుగేళ్ల కిందట యూఏఈలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2021 మ్యాచ్ లో పాకిస్థాన్ చేతిలో ఘోర ప్రదర్శన చేసి జట్టు నుంచి ఉద్వాసనకు గురైన వరుణ్.. ఆ తర్వాత మూడేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ కు ఆడలేకపోయాడు. అయితే గత ఏడాది నవంబర్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతున్నాడు. కేవలం పది నెలల్లోనే ఈ ఫార్మాట్లో నెం.1 స్తానాన్ని దక్కించుకున్నాడు. తాజా ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో తను నెంబర్ వన్ పొజిషన్ కు చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించి మూడో భారత బౌలర్ గా రికార్డులకెక్కాడు. గతంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మాత్రమే ఈ శిఖర స్తానాన్ని చేరుకుని, చరిత్ర సృష్టించారు. తాజాగా ఆ జాబితాలోకి వరుణ్ చేరుకోవడం పట్ల భారత అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.నిజానికి 2021 ప్రపంచకప్ లో తొలిసారి పాక్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ లో ఏకంగా పది వికెట్ల తేడాతో ఇండియా పరాజయం పాలై, ఆ తర్వాత ఏకంగా టోర్నీ నుంచే లీగ్ దశలో నిష్క్రమించింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ చేసిన వరుణ్ పై చాలా విమర్శలు వచ్చాయి. మిస్టరీ స్పిన్నర్ గా బరిలోకి దిగిన వరుణ్ ను పాక్ ప్లేయర్లు అలవోకగా ఎదుర్కొన్నారు. దీంతో తన కంటే తమ గల్లీ బౌలర్లు బాగా బౌలింగ్ చేస్తారని, తను మిస్టరీ స్పిన్నర్ అనడం జోక్ గా ఉందని పలువురు పాక్ మాజీ లు వేళాకోళం చేశారు. అయితే అప్పటి అవమానం నుంచి బౌన్స్ బ్యాక్ అయిన వరుణ్.. సైలెంట్ గా సత్తా చాటాడు. గతేడాది నవంబర్ లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో వరుణ్ ఆకట్టుకున్నాడు. అద్భుతమైన ఆటతీరుతో ఆ సిరీస్ లో మెరిశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన టీ20ల్లోనూ సత్తా చాటాడు. ఫైవ్ వికెట్ హాల్ ప్రదర్శన తోనూ తన సత్తా చాటాడు. ఆ తర్వాత ఏకంగా వన్డే జట్టులోకి వచ్చి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టులో సభ్యునిగా కీలకంగా మారాడు. ఈ క్రమంలో టీ20, వన్డే జట్టులో తన స్తానాన్ని పదిలం చేసుకున్నాడు. తాజాగా యూఏఈలోనే జరుగుతున్న ఆసియా కప్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో రెండు వికెట్లు తీసి, నెం.1 బౌలర్ హోదాను దక్కించుకున్నాడు. నాడు యూఏఈలో హ్యుమిలేషన్ కు గురైన వరుణ్.. తాజాగా అదే గడ్డపై అటు చాంపియన్స్ ట్రోఫీ, ఇటు నెం.1 బౌలర్ కిరీటాలను ధరించాడు. రాబోయే రోజుల్లో టీమిండియా ఆడే మూడు ఫార్మాట్లలోనూ తను సభ్యునిగా కావాలని భారత అభిమానులు

# ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్‌ను ఓడించగలవు

## మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సాధించిన అద్భుతమైన విజయం అనంతరం పాక్ జట్టుపై విమర్శల పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు.దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు.



పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.



# ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శ్రేయాస్ అయ్యర్

టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ కోల్పోయి కష్టాలు పడుతున్నాడు. లక్నోలో ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా-ఎ కెప్టెన్ అయిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ జట్టును నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ కోరీ రోచిచియోలీ బౌలింగ్‌లో కేవలం 13 బంతుల్లోనే 8 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా దులీప్ ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేకపోయాడు.శ్రేయాస్ అయ్యర్ గత మూడు ఇన్నింగ్స్‌లలో పెద్దగా స్కోర్ చేయలేకపోయాడు. దులీప్ ట్రోఫీ 2025లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ తరపున ఆడుతూ, మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ నిరాశాజనకమైన ఫామ్ ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్‌లోనూ కొనసాగింది. ఇది అతని టీమిండియాలో స్థానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అయ్యర్ విఫలమైనప్పటికీ.. ఇండియా-ఎ జట్టులోని నలుగురు బ్యాట్స్‌మెన్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారు హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన పునాది వేశారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీషన్ 113 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేశాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసి, జట్టుకు మంచి ఆరంభం ఇచ్చాడు. సాయి సుదర్శన్ 124 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 73 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్ కూడా హాఫ్ సెంచరీలు పూర్తి చేసి క్రీజులో నిలిచారు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇండియా-ఎ జట్టు స్కోర్ 400 పరుగుల దగ్గరకు చేరుకుంది. మ్యాచ్ జరిగే సమయానికి, భారత్ 4 వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా-ఎ బ్యాట్స్‌మెన్లు ఆధిపత్యం కనబరిచారు. వారు 6 వికెట్ల నష్టానికి 532 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. వారి జట్టులోని ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సెంచరీలు సాధించారు.

# గ్రూప్-బీలో సూపర్-4కు చేరేదెవరో..?



ఆసియా కప్ 2025లో లీగ్ దశ ముగింపుకు చేరుకోవడంతో గ్రూప్-బీలోని మూడు జట్ల మధ్య సూపర్-4 క్వాలిఫికేషన్ కోసం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తమ స్థానాలను పదిలం చేసుకున్నాయి. గ్రూప్-బీలో మాత్రం సూపర్-4 క్వాలిఫికేషన్ జట్ల గురించి ఇంకా స్పష్టత రాలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గనిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న ఈ రేసులో ప్రతి బంతి, ప్రతి పరుగు ఎంతో కీలకమైనది. నేడు శ్రీలంక, అఫ్గనిస్తాన్ మధ్య జరుగునున్న మ్యాచ్‌తో గ్రూప్-బీలో అర్హత సాధించే జట్ల భవితవ్యం నిర్ణయం కానుంది. గ్రూప్-బీలో మూడు జట్లలో ఒక్కొక్కరికి వారి అర్హత అవకాశాలు వేర్వేరుగా ఉన్నాయి. బంగ్లాదేశ్ తమ అన్ని లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసింది. ఇప్పుడు వారి భవితవ్యం శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య నేడు జరగబోయే మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంది. బంగ్లాదేశ్ తన లీగ్ మ్యాచ్‌లన్నీ పూర్తి చేసుకుని తమ భవితవ్యం కోసం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడుతోంది. శ్రీలంక గనుక అఫ్గానిస్తాన్‌ను ఓడిస్తే బంగ్లాదేశ్ సూపర్-4లోకి వెళ్తుంది. కానీ అఫ్గానిస్తాన్ గెలిస్తే బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అందుకే బంగ్లాదేశ్ అభిమానులు శ్రీలంక విజయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అఫ్గానిస్తాన్ గనుక శ్రీలంకను 70 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల తేడాతో ఓడిస్తే, బంగ్లాదేశ్ నెట్ రన్ రేట్ శ్రీలంక కంటే మెరుగ్గా ఉంటుంది. ఈ పరిస్థితిలో బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ రెండూ క్వాలిఫై అవుతాయి.అఫ్గానిస్తాన్ క్వాలిఫికేషన్ సమీకరణం చాలా సులభంగా ఉంది. కానీ వారికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అఫ్గానిస్తాన్ శ్రీలంకను ఏ తేడాతో ఓడించినా, వారి నెట్ రన్ రేట్ బంగ్లాదేశ్ కంటే మెరుగ్గా ఉన్నందున శ్రీలంకతో కలిసి సూపర్-4లో అడుగుపెడుతుంది 70 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల తేడాతో గెలిచినా, లేదా లక్ష్యాన్ని 50 లేదా అంతకంటే ఎక్కువ బంతులు మిగిలి ఉండగానే ఛేదించినా, అఫ్గానిస్తాన్ బంగ్లాదేశ్‌తో కలిసి అర్హత సాధిస్తుంది.ఈ టోర్నీలో శ్రీలంక ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వారి క్వాలిఫికేషన్ అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, వారు జాగ్రత్తగా ఉండాలి. శ్రీలంక అఫ్గానిస్తాన్‌ను ఏ తేడాతో ఓడించినా, వారు గ్రూప్ టాపర్‌గా నిలిచి బంగ్లాదేశ్‌తో కలిసి సూపర్-4కు వెళ్తారు. ఒకవేళ శ్రీలంక ఓడిపోయినా, ఓటమి తేడా 70 పరుగుల కంటే తక్కువగా ఉండాలి. అలా జరిగితే, బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది, శ్రీలంక, అఫ్గానిస్తాన్ క్వాలిఫై అవుతాయి.

# భారత్‌కు మా క్రికెట్‌ను కూల్చే శక్తి ఉంది

## పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా

ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై జరిగిన వివాదం అనంతరం మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ చేసిన డిమాండ్ పాక్ క్రికెట్లో పెద్ద దుమారాన్నే రేపుతోంది. ఈ వివాదంపై పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా కూడా స్పందించి బీసీసీఐపై ఆరోపణలు చేశారు. అయితే ఆయనే గతంలో భారత్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(%ూజదీ%) ఛైర్మన్ గా ఉన్న సమయంలో రమీజ్ రాజా భారత్‌ను ప్రశంసించారు. 2021లో రమీజ్ రాజా మాట్లాడుతూ.. “ఐసీసీ ఒక రాజకీయ సంస్థ. ఐసీసీ ఆదాయంలో 90 శాతం భారత్ నుంచే వస్తుంది. పీసీబీకి వచ్చే నిధుల్లో 50 శాతం ఐసీసీ నుంచే వస్తుంది. భారత్‌లోని వ్యాపార సంస్థలే పాకిస్థాన్ క్రికెట్‌ను నడుపుతున్నాయి. రేపు భారత ప్రధాని ఒక నిర్ణయం తీసుకుని పాకిస్థాన్‌కు ఎటువంటి నిధులు ఇవ్వకుండా ఆపేస్తే, ఈ క్రికెట్ బోర్డు కుప్పకూలిపోతుంది” అని రమీజ్ రాజా చెప్పారు అయితే ఇప్పుడు అదే రమీజ్ రాజా బీసీసీఐని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. భారత్-పాక్ మ్యాచ్ అనంతరం జరిగిన వివాదానికి పైక్రాఫ్ట్ కారణమని ఆరోపించారు. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలనే పీసీబీ డిమాండ్ ను ఐసీసీ పట్టించుకోలేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ జట్టు యూఏ ఈతో మ్యాచ్ ఆడి, కష్టపడి గెలిచి సూపర్-4కు చేరింది. ఈ విజయంతో సెప్టెంబర్ 21 దుబాయ్‌లో మళ్లీ భారత్‌తో తలపడ నుంది.




# ఎఎన్నార్ 101 జయంతి స్పెషల్

## ప్రేమాభిషేకం రీ-రిలీజ్ -థియేటర్లలో ఉచితంగా ప్రదర్శన

దివంగత అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా అభిమానులకు ప్రత్యేక బహుమతి సిద్ధమైంది. ఆయన నటించిన సూపర్‌హిట్ క్లాసిక్ చిత్రాలు డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం మళ్లీ పెద్ద తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సినిమాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎంపిక చేసిన థియేటర్లలో అది కూడా ఉచిత టిక్కెట్లతో ప్రదర్శించనున్నారు. ఇది నిజంగా అభిమానుల్లో విశేష ఆనందాన్ని కలిగిస్తోంది.ఈ రెండు ప్రసిద్ధ చిత్రాలు సెప్టెంబర్ 20 నుంచి మళ్లీ రీ-రిలీజ్ అవుతున్నాయి. పెద్ద తెరపై ఏఎన్‌ఆర్ మాయాజాలాన్ని మళ్లీ ఆస్వాదించే అరుదైన అవకాశం ఇది. ఈ ప్రత్యేక ప్రదర్శనలకు టిక్కెట్లు- బుక్ మై షో లో ఉచిత రిజర్వేషన్ కోసం అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు వంటి ప్రధాన నగరాల్లోని ప్రముఖ థియేటర్లలో ప్రదర్శనలు జరగనున్నాయి. వీటిలో వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో స్వర్ణ ప్యాలెస్, విజయవాడలో కృష్ణ టాకీస్, అలాగే హైదరాబాద్‌లోని ఒక ప్రసిద్ధ థియేటర్ కూడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాలను జోడించే అవకాశం ఉందని సమాచారం. ఏఎన్‌ఆర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఆయన నటన, సిల్వర్ స్క్రీన్‌పై సృష్టించిన మాయాజాలాన్ని అభిమానులు మరోసారి ఆస్వాదించనున్నారు. అభిమానులు తమ తమ నగరాల్లోని థియేటర్లకు వెళ్లి, కుటుంబసభ్యులతో కలిసి ఈ క్లాసిక్ సినిమాలను చూసి ఆనందించాలని పిలుపునిచ్చారు.

# ఓజి నుంచి ప్రకాశ్ రాజ్ పోస్టర్ విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా 'ఓజీ' సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రంలో ఆయన 'సత్య దాదా' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రకాశ్ రాజ్ సీరియస్ లుక్‌లో కనిపించారు. పోస్టర్ ఆధారంగా ఆయన పాత్ర కీలకమని అర్థమవుతోంది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'ఓజీ' రూపొందుతోంది. ఇందులో పవన్ ఇప్పటి వరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.




# హాట్ అందాలతో మెస్మరైజ్ చేస్తున్న రెజీనా..

రెజీనా కసాండ్రా.. తమిళనాడు హీరోయిన్ అయినప్పటికీ తెలుగు సినిమాల్లో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకుంది.. తమిళనాడు చెన్నైలో పుట్టి పెరిగిన ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్లోకి శివ మనసులో శృతి అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది.ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ, కొత్తజంట, పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి ఎన్నో హిట్ సినిమాల్లో మెరిసింది. అలా ఈ హీరోయిన్ తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో నటిగా రాణించింది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫోటోల ద్వారా హాట్ టాపిక్ గా మారింది. ఆ ఫోటోలు చూసినా చాలామంది నెటిజన్లు "హాట్ గా ఉన్నావు.. చెమటలు పట్టిస్తున్నావు" అంటూ కామెంట్లు పెడుతున్నారు. తాజాగా రెజీనా తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో బ్లాక్ కలర్ పార్టీవేర్ డ్రెస్ లో ఉన్న ఫోటోలను షేర్ చేసుకుంది. ఆ ఫోటోలలో రెజీనా కసాండ్రా అచ్చం ప్రిన్సెస్ లాగే మెరిసిపోతుంది. ప్రిన్సెస్ వేసుకునే డ్రెస్ తో పాటు ఆమె హెయిర్ స్టైల్ కూడా అచ్చం ప్రిన్సెస్ మాదిరి లాగే ఉండడంతో అచ్చం దేవకన్యలా, రాజకుమారిలా ఉన్నావు అంటూ చాలామంది నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఈ బ్లాక్ కలర్ డ్రెస్ కి వైట్ కలర్ పూసల చైన్ ని కాంబినేషన్ గా మెడలో ధరించింది రెజీనా.. అలాగే చేతికి కూడా పూసల బ్రేస్లెట్ ని పెట్టుకోవడంతో మరింత లుక్ వచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్స్ హాట్ హాట్ గా కామెంట్లు పెట్టడంతో పాటు హాట్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోల కింద రెజీనా "హలో అపరిచితుడు.. మిస్ కసాండ్రా..మీకు వీలైతే" అంటూ క్యాప్షన్ పెట్టింది. ఇక రెజీనా కసాండ్రా సినిమాల విషయానికి వస్తే.. తమిళంలో మూకుత్తి అమ్మన్ -2,కల్లా పార్ట్, అనంతన్ కాదు, పార్టీ,ఫ్లాష్ బ్యాక్, సూర్పనగై వంటి సినిమాల్లో చేస్తోంది. అలాగే తెలుగులో కైవల్య అనే సినిమాలో నటిస్తోంది. ఇకపోతే ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలు అవుతున్నా.. ఇప్పటికీ తగ్గని క్రేజ్ తో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఒకవైపు హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే మరొకవైపు క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలతో కూడా ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె ఢీ వంటి డాన్స్ షోలకు జడ్జిగా కూడా వ్యవహరిస్తూ అభిమానులకు చేరువ అవుతోంది. మొత్తానికి అయితే వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న రెజీనా ఇటు సోషల్ మీడియాలో కూడా అందాలు ఒలకబోస్తూ మరింత హాట్ టాపిక్ గా మారిందని చెప్పవచ్చు.



# సెప్టెంబర్ సినిమాలకు కలసి వచ్చింది

## కిష్కింధపురి సక్సెస్ మీట్‌లో అనిల్ రావిపూడి



ఈ సెప్టెంబర్‌లో థియేటర్‌లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు- హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏ సినీ నేపథ్యం లేనట్లు- కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి- చిరంజీవి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు చూస్తారని బాబీ నమ్మకంగా చెప్పారు.తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి. కానీ, సెప్టెంబర్‌ను మాత్రం ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. సాయి దుర్గాతేజ్ అంటే నాకు చాలా ఇష్టం. ఒక బ్రదర్‌గా ఆయన ఎప్పుడూ నాకు తోడున్నారని సాయి శ్రీనివాస్ తెలిపారు.



# కిస్ మూవీ ట్రైలర్ విడుదల

తమిళ నటుడు కవిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కిస్'. 'దాదా' సినిమాతో మంచి హిట్ అందుకున్న కవిన్.. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ కృష్ణన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. రోమియో పిక్చర్స్ బ్యానర్‌పై రాహుల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా, సినిమా నుంచి తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో కవిన్.. ప్రేమ, ముద్దు అంటే అస్సలు ఇష్టపడని యువకుడి పాత్రలో కనిపిస్తున్నారు.

# కల్కి-2 నుంచి తప్పకున్న దీపిక



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' పార్ట్-2 నుంచి దీపక తప్పుకున్నారు. గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు- ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది.

# కుటుంబ గొడవలతో మౌనంగా ఉన్నా

## దక్ష ప్రమోషన్‌లో వెల్లడించిన మంచు లక్ష్మి



ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబుతో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు. మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పానని అన్నారు. ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు.